www.epaper.asthram.com

# సామాన్యుడి అస్త్రం

తెలుగు దినపత్రిక

ఆదివారం 7 డిసెంబర్ 2025

సంగారెడ్డి సంచిక : 10- సంపుటి : 1 పేజీలు : 8 వెల : రూ. 5/-

### ఆ గ్లూకోజ్ మానిటర్ల వాడకం ఆపండి

అబాట్ డయాబెటిస్ కేర్ తయారు చేసిన గ్లూకోజ్ మానిటర్ సెన్సార్‌ల వల్ల ఏడుగురు మరణించడం, సుమారు ఏడు వందల మంది తీవ్ర అనారోగ్య ముప్పు బారిన పడటంతో.. కొన్ని రకాల గ్లూకోజ్ మానిటర్‌ల వాడకాన్ని ఆపేయాలని అమెరికా ఆహార, ఔషధ నియంత్రణ సంస్థ (యూఎస్‌ఎఫ్‌డీఏ) హెచ్చరించింది. కొన్ని ఫ్రీస్టయిల్ లిబ్రే 3, ఫ్రీస్టయిల్ లిబ్రే 3 ప్లస్ సెన్సార్లు తప్పుడు గ్లూకోజ్ రీడింగ్‌లను చూపించొచ్చని ఎఫ్‌డీఏ అధికారులు తెలిపారు. 'తప్పు రీడింగ్ వల్ల మధుమేహ రోగులు.. వ్యాధి చికిత్స కోసం అవలంబించే జాగ్రత్తలను తగ్గించే అవకాశం ఉంటుంది. కార్బోహైడ్రేట్లను ఎక్కువగా తినడం, ఔషధాలు, ఇన్సులిన్ తీసుకోవడాన్ని తగ్గించడం లేదా మానేయడం లాంటివి చేయొచ్చు.

# విశాఖలో విజయ పతాక

## చితగ్గొట్టిన టాపార్డర్.. జైస్వాల్ సెంచరీ

## రో-కో ఫిఫ్టీ-ఫిఫ్టీ.. ఆఖరి వన్డేలో 9 వికెట్లతో జయభేరి




2-1తో సిరీస్ వశం




7లో

టెస్టు సిరీస్‌లో వైట్‌వాష్ తర్వాత టీమ్‌ఇండియా సామర్థ్యంపై ఎన్నో సందేహాలు! వన్డేల్లో అయినా ఫలితం మారుస్తారా అన్న ప్రశ్నలు! తొలి వన్డేలో 350 లక్ష్యాన్ని కాపాడుకోవడానికి ఆపసోపాలు పడి.. రెండో వన్డేలో 358 పరుగులను కూడా రక్షించుకోలేకపోయినపుడు.. నిర్ణయాత్మక పోరులో ఎలాంటి ఫలితం వస్తుందో అన్న అనుమానం! కానీ అచ్చొచ్చిన విశాఖపట్నంలో భారత జట్టు రెచ్చిపోయింది. రెండేళ్లకు పైగా, వరుసగా 20 వన్డేల్లో కలిసి రాని టాస్ ఇక్కడ టీమ్‌ఇండియానే వరించింది. భారీ స్కోరు చేసేలా కనిపించిన ప్రత్యర్థికి బౌలర్లు కళ్లెం వేశారు. ఇక బ్యాటర్లయితే మామూలుగా రెచ్చిపోలేదు. వన్డేల్లో తొలిసారి తన ముద్రను చాటుతూ యశస్వి జైస్వాల్ తొలి శతకం సాధిస్తే.. వెటరన్ స్టార్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లి జోరు కొనసాగిస్తూ మెరుపు అర్ధశతకాలు బాదారు. తిరుగులేని విజయంతో వన్డే సిరీస్‌ను సొంతం చేసుకున్న భారత్.. ఆత్మవిశ్వాసంతో టీ20 పోరుకు సిద్ధమైంది.



### ఇది తాత్కాలిక నిర్ణయం మాత్రమే

- పైలట్ల నిబంధనలపై వెనక్కి తగ్గలేదు: కేంద్రం
- పైలట్ల కొత్త ఈఊబ నిబంధనలు కొనసాగుతాయన్న కేంద్రం
- ఇండిగో ఏ320 విమానాలకు మాత్రమే తాత్కాలిక వెసులుబాటు
- విమానాల షెడ్యూల్స్ సరిచేసేందుకే ఈ నిర్ణయం అని వివరణ



### భారత్‌కు త్వరలో 40 వేల ఇజ్రాయెల్ లైట్ మిషన్ గన్స్

- ఇజ్రాయెల్‌కు చెందిన రక్షణ సంస్థ ఇజ్రాయెల్ వెపన్ ఇండస్ట్రీస్ వెల్లడి
- 1,70,000 కార్బైన్‌లకు సంబంధించిన ఒప్పందం ఖరారు చివరి దశలో ఉందని వెల్లడి



### త్వరలో భారత్‌కు ఇజ్రాయిల్ నుంచి 40 వేల ఎల్‌ఎమ్‌జీలు

- "మేము ప్రస్తుతం మూడు పెద్ద కార్యక్రమాలలో పాల్గొంటున్నాము
- మొదటిది గత సంవత్సరం సంతకం చేసిన 40 వేల లైట్ మెషిన్ గన్ల ఒప్పందం


### ఇండియా కూటమి వెంటిలేటర్‌పై ఉంది

- నితీశ్ కుమార్‌ను మళ్లీ ఎన్డీయే వైపు తామే నెట్టేసినట్లు అనిపిస్తోందన్న ఒమర్ అబ్దుల్లా
- ఎన్నికల్లో బీజేపీ పోరాడే తీరుపై ప్రశంసలు
- ఈవీఎంల విషయంలో అనుమానాలు లేవని వెల్లడి



### డిసెంబర్ 10 నుంచి... భారత్, అమెరికా మధ్య వాణిజ్య చర్చలు

- ఢిల్లీలో జరగబోయే చర్చల్లో అమెరికా డిప్యూటీ ట్రేడ్ రిప్రజెంటేటివ్
- 50 శాతం సుంకాలు విధించిన తర్వాత చర్చలు జరగడం ఇది రెండోసారి
- ఈ నెలాఖరు నాటికి వాణిజ్య



### కేసీఆర్, బీఆర్ఎస్ మీద ఏడ్వడం తప్ప నువ్వు చేసిందేంటి

- విజయోత్సవాలు అంటూ విచ్చలవిడిగా తిరుగుతూ, వికృతంగా మాట్లాడటం వల్ల చేయనివి చేసినట్లు అయిపోవు
- సీఎం రేవంత్ రెడ్డిపై హరీశ్‌రావు ధ్వజం

# మా విజన్‌తో ప్రపంచ దృష్టిని ఆకర్షిస్తాం



- "6 ఖండాలు 44 దేశాలు 154 మంది ప్రతినిధులు వస్తున్నారు.
- తెలంగాణ భవిష్యత్‌కు సంబంధించిన ఎకనమిక్ సమ్మిట్ ఇది.
- రాష్ట్ర ప్రయోజనాలకు ఉపయోగకరం
- డిసెంబర్ 8న 1.30 గంటలకు ప్రారంభం అవుతుంది.

**హైదరాబాద్**

తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌లో తమ విజన్‌తో ప్రపంచం దృష్టిని ఆకర్షిస్తామని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. ఈ సమ్మిటకు వందలాది మంది విదేశీ ప్రతినిధులు వసు_్తన్నాయన్నారని, రాష్ట్ర ప్రయోజనాల కోరుకునే వారంతా ఇందులో పాల్గొనాలని మల్లు సూచించారు. "6 ఖండాలు 44 దేశాలు 154 మంది ప్రతినిధులు వస్తున్నారు. తెలంగాణ భవిష్యత్‌కు సంబం ధించిన ఎకనమిక్ సమ్మిట్ ఇది. రాష్ట్ర ప్రయోజనాలకు ఉపయోగకరం. డిసెంబర్ 8న 1.30 గంటలకు ప్రారంభం అవుతుంది. 9న సాయంత్రం 6 గంటలకు ముగింపు కార్యక్రమం ఉంటుంది. ఈ సమ్మిట్‌ను గవర్నర్ ప్రారంభిస్తారు' అని భట్టి తెలిపారు. 8న 2.30కి సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడతారు. - మిగతా3లో



- అభివృద్ధి చెందిన దేశాలతో తెలంగాణ పోటీ
- గ్లోబల్ సమ్మిట్ ఏర్పాట్లను పరిశీలించి అధికారులతో సమావేశం నిర్వహించిన రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి
- లక్ష్యాలు, ఆలోచనలను ఈ సమ్మిట్‌లో వివరించబోతున్నాం
- గౌరవ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిగారి సూచనల మేరకు సమ్మిట్ ఏర్పాట్లను పరిశీలించడం జరిగింది

**హైదరాబాద్**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ఈనెల 8, 9 తేదీల్లో భారత్ ఫ్యూచర్ సిటీ వేదికగా నిర్వహించే గ్లోబల్ సమ్మిట్ ప్రపంచం లోనే రోల్ మోడల్‌గా నిలుస్తుందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసం బంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. ఫ్యూచర్ సిటీలో గ్లోబల్ సమ్మిట్ ఏర్పాట్లను మంత్రి శనివారం - మిగతా3లో

# పేదల ఆకలి తీర్చడమే ప్రభుత్వ లక్ష్యం

- పదేళ్ల దోపిడీ ఇంకా చాల్లేదా కేసీఆర్
- సీఎం రేవంత్‌రెడ్డి సెటైర్లు
- కేసీఆర్ హయాంలో పేదలకు రేషన్ కార్డులు ఇవ్వాలనే ఆలోచనే చేయలేదు
- పేదలందరికీ తమ ప్రభుత్వంలో రేషన్ కార్డులు ఇచ్చామని స్పష్టం
- పేదలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నాం
- 'కేసీఆర్ హయాంలో పేదలకు దొడ్డుబియ్యం ఇచ్చారు
- దేశంలో ఏ రాష్ట్రంలోనూ సన్నబియ్యం ఇవ్వట్లేదు
- మా హయాంలో సన్నబియ్యం సరఫరా చేస్తున్నాం



**నల్లగొండ**

తమ ప్రభుత్వంలో సంక్షేమం, అభివృద్ధి రెండుకళ్లుగా పాలన సాగుతోందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు. ప్రజాపాలన రెండేళ్లు పూర్తిచేసుకుంటున్నామని పేర్కొన్నారు. నిజాంలు, రజాకార్లను తరిమికొట్టిన ప్రాంతం నల్గొండ అని చెప్పుకొచ్చారు. గడీల పాలనను ప్రజలు తరిమికొట్టారని ప్రస్తావించారు. కేసీఆర్ హయాంలో పేదలకు రేషన్ కార్డులు ఇవ్వాలనే ఆలోచనే చేయలేదని విమర్శిం చారు. పేదలందరికీ తమ ప్రభుత్వంలో రేషన్ కార్డులు ఇచ్చామని స్పష్టం చేశారు. పేదలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ అందిస్తున్నామని పేర్కొన్నారు. ఇవాళ(శనివారం) నల్లగొండ జిల్లాలోని దేవరకొండలో సీఎం రేవంత్‌రెడ్డి పర్యటించారు. పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. అనంతరం భారీ బహిరంగ సభలో ప్రసంగించారు సీఎం రేవంత్‌రెడ్డి. 'కేసీఆర్ హయాంలో పేదలకు దొడ్డుబియ్యం ఇచ్చారు. దేశంలో ఏ రాష్ట్రంలోనూ సన్నబియ్యం ఇవ్వట్లేదు. మా హయాంలో సన్నబియ్యం సరఫరా చేస్తున్నాం. పేదల ఆకలి తీర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం. డబుల్ బెడ్‌రూం ఇళ్లు - మిగతా3లో

# త్వరలో భారత్‌కు ఇజ్రాయిల్ నుంచి 40 వేల ఎల్ఎమ్‌జీలు



త్వరలో భారత్‌కు 40 వేల లైట్ మెషీన్ గన్లు సరఫరా చేసేందుకు ఇజ్రాయెల్ రక్షణ సంస్థ సిద్ధమవుతోంది. ఇరుదేశాల మధ్య కుదిరిన రక్షణ ఒప్పందంలో భాగంగా ఇజ్రాయెల్‌కి చెందిన (ఎబతీజీవశ్రీ చివజీజూనీని ఎనిటబీబబితీతివబ (ఎచిఎ) సంస్థ భారత్‌కు లైట్ మెషిన్ గన్స్ సరఫరా చేయడానికి రెడీ అయ్యింది. ఈ సరఫరా 2026 ఆరంభం నుంచి మొదలుకానుంది. వచ్చే ఏడాది ప్రారంభం నుండి 40,000 లైట్ మెషిన్ గన్స్ (ఎల్ ఎంజీ) మొదటి బ్యాచ్ ను భారతదేశానికి పంపిణీ చేయడం ప్రారంభిస్తుందని ఇజ్రాయెల్ ప్రధాన రక్షణ సంస్థ తెలిపింది. ఇజ్రాయెల్ వెపన్ ఇండస్ట్రీస్ (ఐడబ్ల్యూఐ) సీఈవో షుకీ స్వార్ట్జ్ మాట్లాడుతూ భారతదేశంలో పిస్టల్స్, రైఫిల్స్, మెషిన్ గన్లు వంటి ఆయుధాల అమ్మకంపై భారత హోం మంత్రిత్వ శాఖకు చెందిన అనేక ఏజెన్సీలతో కలిసి పనిచేస్తామని తెలిపారు.

"మేము ప్రస్తుతం మూడు పెద్ద కార్యక్రమాలలో పాల్గొంటున్నాము. మొదటిది గత సంవత్సరం సంతకం చేసిన 40 వేల లైట్ మెషిన్ గన్ల ఒప్పందం. మేము అన్ని పరీక్షలు, ప్రభుత్వ దర్యాప్తులను పూర్తి చేశాం. ఉత్పత్తి చేయడానికి మాకు లైసెన్స్ వచ్చింది. మేము సంవత్సరం ప్రారంభంలో మొదటి సరుకును పంపిణీ చేయడానికి సిద్ధమవుతున్నాం' అని తెలిపారు. లైట్ మెషీన్ గన్స్( ఒఓఉ) సరఫరా ఐదేళ్ల పాటు ఉంటుందని ఆయన స్పష్టం చేశారు. ఇంతకంటే త్వరగా సరఫరా చేయగలనని, అయితే మొదటి లాట్ సంవత్సరం ప్రారంభంలో పంపిణీ చేసే అవకాశం ఉందన్నారు. కార్బైన్ కోసం టెండర్ అని చెప్పారు. ఇందులో కంపెనీ రెండో అత్యధిక బిడ్ వేలం వేయగా, 'భారత్ ఫోర్జ్' ప్రధాన బిడ్డర్‌గా నిలిచింది. మేము ఈ ఒప్పందంలో 40 శాతం సరఫరా చేయాలనుకుంటున్నాము. మేము ఒప్పందంపై సంతకం చేయడానికి ముందు దశలో ఉన్నాం. ఇది ఈ సంవత్సరం చివరి నాటికి లేదా వచ్చే సంవత్సరం ప్రారంభంలో పూర్తవుతుందని నేను భావిస్తున్నాను. సీక్యూబీ కార్బైన్‌లో 60 శాతం భారత్ ఫోర్జ్ సరఫరా చేయనుంది, మిగిలిన 40 శాతం (1,70,000 యూనిట్లు) అదానీ గ్రూప్ కంపెనీ పీఎల్ఆర్ సిస్టమ్స్ సరఫరా చేస్తుంది' అని స్పష్టం చేశారు. అర్బెల్ టెక్నాలజీ గురించి స్వార్ట్జ్ మాట్లాడుతూ, ' ఇది కంప్యూటరైజ్డ్ ఆయుధ వ్యవస్థ, దీనిలో ఒక సైనికుడు సరైన లక్ష్యంలో ఉన్నప్పుడు సంక్లిష్టమైన అల్గోరిథం గుర్తిస్తుంది మరియు ఆపై గొప్ప వేగం మరియు ఖచ్చితత్వంతో కాల్పులు జరుపుతుంది. ఈ సాంకేతిక పరిజ్ఞానంతో భారతదేశాన్ని అనుసంధానించడంపై ప్రాథమిక చర్చలు జరుగుతున్నాయి' అని పేర్కొన్నారు. "అర్బెల్ టెక్నాలజీని అవలంబించడానికి మేము వివిధ ఏజెన్సీలతో ప్రారంభ చర్చలు జరుపుతున్నాం వారు దానిని తీసుకోవాలని నిర్ణయించుకున్న తర్వాత, మేము దానిని ఇజ్రాయెల్‌తో పాటు భారతదేశంలో సంయుక్తంగా తయారు చేసి సరఫరా చేస్తాం పిఎల్ఆర్ సిస్టమ్స్ భారతదేశంలో ఈ సహ-ఉత్పత్తిని నిర్వహిస్తుంది' అని తెలిపారు.

**ఎందుకు ఇది ముఖ్యమైంది?**

భారత రక్షణ సామర్థ్యం పెరుగుతుంది: కొత్త తరం ఒఓఉలు సైనికులకు అధునాతన ఫైర్‌పవర్ అందిస్తాయి.

ఇజ్రాయెల్-భారత్ రక్షణ సంబంధాలు బలపడుతున్నాయి: ఇజ్రాయెల్ ఇప్పటికే భారత్‌కు డ్రోన్లు, రాడార్లు ఇతర రక్షణ సాంకేతికతలు అందిస్తోంది. ఈ ఒప్పందం భారత్‌కి రక్షణ సామర్థ్యాన్ని పెంచడమే కాకుండా, ఇజ్రాయెల్‌తో వ్యూహాత్మక సంబంధాలను మరింత బలపరుస్తుంది.

# ఇండియా కూటమి వెంటిలేటర్‌పై ఉంది




'ఇండియా' కూటమిపై జమ్ము కశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా సంచలన వ్యాఖ్యలు చేశారు. ఈ కూటమి ప్రస్తుతం వెంటిలేటర్‌పై ఉందని ఆయన అభిప్రాయపడ్డారు. బీహార్ ముఖ్యమంత్రి నితీశ్ కుమార్‌ను మళ్లీ ఎన్డీయే వైపు తామే నెట్టేసినట్లు అనిపిస్తోందని అన్నారు. బీహార్ ఎన్నికల అనంతరం పరిస్థితి మరింత దిగజారిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఓ వార్తా సంస్థ కార్యక్రమంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఎన్నికల్లో బీజేపీ పోరాడే తీరును ఆయన ప్రశంసించారు. అయితే తనకు ఆ పార్టీతో ప్రత్యక్ష సంబంధాలు లేవని, ఆ పార్టీ రాజకీయాలను తాను వ్యతిరేకిస్తూనే ఉంటానని స్పష్టం చేశారు. ఇండియా కూటమి కోసం గతంలో నితీశ్ కుమార్ చేసిన ప్రయత్నాలను ఒమర్ అబ్దుల్లా ప్రస్తావించారు. ఆయనను తామే ఎన్డీయేలోకి వెళ్లేలా చేసినట్లు తాను భావిస్తున్నానని అన్నారు. ప్రస్తుతం ప్రతిపక్ష కూటమి వెంటిలేటర్‌పై ఉన్నట్లుగా ఉందని పేర్కొన్నారు. కోలుకుంటున్నామని భావించే సమయానికి బీహార్ వంటి ఫలితాలు పరిస్థితిని మరింత దిగజార్చాయని అన్నారు. తాము ఒక కూటమిగా చెప్పుకుంటున్నామంటే మరింత సమగ్రంగా ఉండాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. బీహార్ ఎన్నికల్లో బీజేపీ అద్భుతంగా పోరాడిందని, ఎన్నికల పైనే తమ జీవితాలు ఆధారపడినట్లుగా వ్యవహరించిందని అన్నారు. కానీ ఇండియా కూటమి పట్టింపులేనట్లుగా వ్యవహరించిందని విమర్శించారు. ఎన్నికల ఫలితాల తారుమారు విషయంలో ఈవీఎంలపై అనుమానాలు లేవని ఆయన స్పష్టం చేశారు. కానీ ఓటరు జాబితాలను మార్చడం, నియోజకవర్గాల పునర్విభజన వంటి చర్యలతో ఇది సాధ్యమేనని అభిప్రాయపడ్డారు. కేంద్ర ప్రభుత్వంతో సత్సంబంధాలు ఉన్నంత మాత్రాన తాను బీజేపీతో పొత్తులో ఉన్నట్లు కాదని ఆయన వ్యాఖ్యానించారు.

# డిసెంబర్ 10 నుంచి... భారత్, అమెరికా మధ్య వాణిజ్య చర్చలు



భారత్, అమెరికా మధ్య వాణిజ్య ఒప్పందం త్వరలో కార్యరూపం దాల్చే అవకాశం ఉంది. ఈ విషయాన్ని విదేశాంగ మంత్రి ఎస్. జైశంకర్ సైతం శనివారం వెల్లడించారు. ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పంద చర్చలు డిసెంబర్ 10న ప్రారంభం కానున్నాయి. మూడు రోజుల పాటు సాగే ఈ చర్చల్లో మొదటి విడత ఒప్పందంపై ప్రధానంగా దృష్టి సారించనున్నారు. ఢిల్లీలో జరగబోయే ఈ చర్చలకు అమెరికా తరపున హాజరవుతున్న బృందంలో డిప్యూటీ ట్రేడ్ రిప్రజెంటేటివ్ రిక్ స్విజ్జర్ పాల్గొంటున్నారు. భారత్ ఎగుమతులపై అమెరికా 50 శాతం సుంకాలు విధించిన తర్వాత వాణిజ్య ఒప్పందంపై చర్చలు జరగడం ఇది రెండోసారి. చివరిసారి అమెరికా ప్రతినిధులు సెప్టెంబరు 16న భారత్‌కు వచ్చారు. ఆ తర్వాత సెప్టెంబర్ 22న వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ బృందం చర్చల కోసం అమెరికాకు వెళ్లింది. త్వరలో అమెరికాతో తొలి దశ వాణిజ్య ఒప్పందం కుదిరే అవకాశం ఉందని వాణిజ్య శాఖ కార్యదర్శి రాజేశ్ అగర్వాల్ ఇటీవల తెలిపారు. భారత ఎగుమతిదారులకు లబ్ధి చేకూరేలా సుంకాలను ప్రస్తావిస్తామని ఆయన వెల్లడించారు. టారిఫ్‌ల సమస్యను పరిష్కరించేందుకు ఒకసారి, పూర్తిస్థాయి వాణిజ్య ఒప్పందం దిశగా మరో విడత చర్చలు ఉంటాయని తెలిపారు. 2025 డిసెంబర్ నాటికి వాణిజ్య చర్చలు పూర్తి చేయాలని ఇరు దేశాలు లక్ష్యంగా పెట్టుకున్నాయి.

# ప్రపంచ దేశాలతో భారత్ బంధాలను ఎవరూ వీటో చేయలేరు



న్యూఢిల్లీ: ప్రపంచంలోని ఏ దేశంతోనైనా సంబంధాలను ఏర్పరచుకునే స్వేచ్ఛ భారత్‌కు ఉందని కేంద్ర విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్ అన్నారు. ప్రపంచం ఎన్నో ఒడిదుడుకులను ఎదుర్కొంటున్నా న్యూఢిల్లీ-మాస్కో సంబంధాలు చిరకాలంగా స్థిరంగా ఉన్నాయని చెప్పారు. వేరే దేశంలో ఇండియా సంబంధాలను వీటో చేసే హక్కు ఏ దేశానికీ లేదని స్పష్టం చేశారు. శనివారంనాడిక్కడ జరిగిన హిందుస్థాన్ టైమ్స్ లీడర్‌షిప్ సమ్మిట్‌లో కేంద్రమంత్రి మాట్లాడారు. రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ భారత్‌లో రెండ్రోజుల పర్యటన జరిపిన నేపథ్యంలో జైశంకర్ తాజా వ్యాఖ్యలు చేశారు. పుతిన్ ఉన్నత స్థాయి పర్యటన అమెరికాతో భారత్ సంబంధాలను చిక్కుల్లో నెట్టే అవకాశాలపై అడిగినప్పుడు, వీలైనన్ని ఎక్కువ దేశాలతో సంబంధాలు కొనసాగించడం ఇండియాకు చాలా కీలకమని, ప్రపంచంలో తన స్థానాన్ని బలోపేతం చేసుకునేందుకు ఎవరితో సంబంధాలు కొనసాగించాలో ఎంపిక చేసుకునే స్వేచ్ఛ భారత్‌కు ఉందని మంత్రి సమాధానమి చ్చారు. 'గత 70-80 ఏళ్లుగా ప్రపంచం ఎన్నో ఆటుపోట్లు చవిచూసింది. కానీ భారత్, రష్యా మధ్య సంబంధాలు స్థిరంగా ఉన్నాయి. చైనా లేదా యూరప్‌తో రష్యా సంబం ధాల్లో ఆటుపోట్లు తలెత్తాయి. దౌత్యం అంటే మరొకరిని సంతోషపెట్టడం కాదు' అని వివరించారు. వాషింగ్టన్‌తో వాణిజ్య ఒప్పందం త్వరలోనే వాస్తవరూపం దాల్చనుందని జైశంకర్ ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. యూఎస్‌తో వాణిజ్యం అనేది చాలా ముఖ్యమైన అంశమని, సహేతుకమైన నిబంధనలతో ముందుకు వెళ్తున్నామని అన్నారు. కార్మికులు, రైతులు, మధ్యతరగతి ప్రయోజనాలు తమకు ముఖ్యమని చెప్పారు.

# భారత్ ఎదుర్కొంటున్న అనేక సమస్యలకు పాక్ ఆర్మీనే కారణం



న్యూఢిల్లీ: పాకిస్థాన్ ఆర్మీని భారత విదేశాంగ మంత్రి ఎస్.జైశంకర్ విమర్శించారు. భారత్ ఎదుర్కొంటున్న అనేక సమస్యలకు పాక్ ఆర్మీనే కారణమని అన్నారు. పాక్ ఆర్మీ భారత్‌పై సైద్ధాంతిక శత్రుత్వానికి పాల్పడుతోందన్నారు. 'ఉగ్రవాదం, ఉగ్రవాద శిక్షణా శిబిరాలను ఏర్పాటు చేయడం వంటివి చూసినప్పుడు వారు ఇండియాపట్ల శత్రుత్వ విధానాన్ని అనుసరించడం చాలా స్పష్టంగా కనిపిస్తుంది. ఇదంతా చేస్తున్నదెవరు? ఆర్మీనే' అని జైశంకర్ చెప్పారు. అయితే పాక్ నుంచి ఎలాంటి సవాళ్లు ఎదురైనా దానిని ఎలా ఎదుర్కోవాలనేది న్యూఢిల్లీ చూసుకుంటుందని చెప్పారు. పాకిస్థాన్ ఆర్మీ చీఫ్ ఆసిమ్ మునిర్ గురించి మాట్లాడుతూ, టెర్రరిస్టుల్లో మంచి టెర్రరిస్టులు, చెడు టెర్రరిస్టులు ఉండనట్టే మంచి మిలటరీ నాయకులు, చెడ్డ మిలటరీ నాయకులు అని ఉండరని అన్నారు. ఆపరేషన్ సిందూర్‌పై మాట్లాడుతూ, భారత్ నిర్దిష్ట నియమాలు, నిబంధల కింద ఆపరేషన్ చేపట్టిందన్నారు. ఎలాంటి చర్య తీసుకున్నా దేశానికి, దేశ ప్రజలకు, మీడియాకు, సివిల్ సొసైటీకి జవాబుదారీగా నిలిచిందని చెప్పారు. పహల్గాం ఉగ్రదాడికి ప్రతీకారంగా భారత్ ఆపరేషన్ సిందూర్‌తో పాక్‌పై విరుచుకుపడింది. పాకిస్థాన్‌లోని తొమ్మిది ప్రాంతాల్లో 24 క్షిపణి దాడులు జరిపింది. 70 మంది ఉగ్రవాదులను మట్టుబెట్టింది. మరో 60 మంది ఉగ్రవాదులు గాయపడ్డారు. దీంతో పాకిస్థాన్ ఎల్ఓసీ వెంబడి విచక్షణారహితంగా కాల్పులకు తెగబడింది. మే 10న ఇరుదేశాలు కాల్పుల విరమణకు అంగీకరించాయి.

## ఇది తాత్కాలిక నిర్ణయం మాత్రమే



విమాన పైలట్ల కోసం తీసుకొచ్చిన కొత్త విధి నిర్వహణ సమయ పరిమితుల నిబంధనలను పూర్తిగా నిలిపివేయలేదని, కేవలం ఇండిగో ఎయిర్‌లైన్స్‌కు చెందిన ఏ320 విమానాలకు మాత్రమే పరిమితమైన, తాత్కాలిక వెసులుబాట్లు కల్పించామని పౌర విమానయాన మంత్రిత్వ శాఖ స్పష్టం చేసింది. కొత్త నిబంధనల వల్ల విమాన షెడ్యూళ్లలో గందరగోళం నెలకొనడంతో, వాటిని సరిదిద్దేందుకే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలిపింది. శుక్రవారం మంత్రిత్వ శాఖ చేసిన ఓ ప్రకటనలో ఈఆఉఒ ఆదేశాలను తక్షణమే నిలిపివేస్తున్నట్లు పేర్కొనడంతో కొంత అపోహ నెలకొంది. అయితే, ఆ ప్రకటన వెలువడటానికి గంట ముందే డీజీసీఏ కేవలం ఇండిగో ఏ320 ఫ్లీట్‌కు మాత్రమే 2026 ఫిబ్రవరి 10 వరకు మినహాయింపులు ఇస్తూ ఉత్తర్వులు జారీ చేసిందని అధికారులు వివరించారు. నవంబర్ 1 నుంచి అమల్లోకి వచ్చిన ఈ కొత్త రూల్స్ కారణంగా విమానాలు భారీగా ఆలస్యం కావడం, రద్దు కావడంతో ఈ చర్యలు తీసుకున్నారు. ఈ సడలింపులలో భాగంగా.. రాత్రి డ్యూటీ సమయాన్ని పాత పద్ధతి ప్రకారమే (రాత్రి 12 నుంచి ఉదయం 5 వరకు) పరిగణించడం, రాత్రి డ్యూటీలో ల్యాండింగ్‌ల సంఖ్యపై పరిమితిని మార్చడం వంటివి ఉన్నాయి. అయితే, పైలట్ల డ్యూటీ గంటలు, విశ్రాంతి అవసరాలు, వారానికి తప్పనిసరిగా 48 గంటల విశ్రాంతి వంటి కీలకమైన భద్రతా నిబంధనలు యథాతథంగా కొనసాగుతాయని అధికారులు నొక్కిచెప్పారు. ఈ సడలింపులు ఇండిగోలోని ఇతర విమానాలకు గానీ, వేరే ఏ ఇతర ఎయిర్‌లైన్స్‌కు గానీ వర్తించవని స్పష్టం చేశారు. ప్రయాణికుల ఇబ్బందులను తగ్గించి, విమాన కార్యకలాపాల్లో స్థిరత్వాన్ని తీసుకురావడమే ఈ తాత్కాలిక చర్యల ముఖ్య ఉద్దేశమని వెల్లడించారు.

## భారత్‌కు త్వరలో 40 వేల ఇజ్రాయెల్ లైట్ మిషన్ గన్స్



ఇజ్రాయెల్‌కు చెందిన ప్రముఖ రక్షణ సంస్థ ఇజ్రాయెల్ వెపన్ ఇండస్ట్రీస్ (ఐడబ్ల్యూఐ) వచ్చే ఏడాది ప్రారంభంలో భారతదేశానికి 40,000 లైట్ మెషిన్ గన్స్ (ఎల్ఎంజీ) మొదటి బ్యాచ్‌ను సరఫరా చేయనున్నట్లు తెలిపింది. దాదాపు 1,70,000 న్యూ-ఏజ్ కార్బైన్‌లను సరఫరా చేయడానికి ఇరుదేశాలు ఒప్పందంపై సంతకాలు చేయనున్నట్లు పేర్కొంది. ఈ అంశం చివరి దశలో ఉందని తెలిపింది. పిస్టల్స్, రైఫిల్స్, మెషిన్ గన్స్ సహా ఇతర రక్షణ ఉత్పత్తులను మార్కెట్ చేసుకునేందుకు భారత హోంశాఖలోని వివిధ ఏజెన్సీలతో సంప్రదింపులు చేస్తున్నట్లు పీటీఐ వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఐడబ్ల్యూఐ సీఈవో షూకి స్కాట్జ్ పేర్కొన్నారు. గత ఏడాది చేసుకున్న ఒప్పందం ప్రకారం 40 వేల లైట్ మెషిన్ గన్స్‌ను తొలుత అందించే ప్రయత్నాలు చేస్తున్నామని స్కాట్జ్ తెలిపారు. ఇప్పటికే పరీక్షలు, తనిఖీలు పూర్తికాగా ఉత్పత్తి కోసం లైసెన్స్ పొందినట్లు వెల్లడించారు. వచ్చే ఏడాది ప్రారంభంలో తొలి బ్యాచ్‌ను అందించాలని ప్రయత్నిస్తున్నామని అన్నారు. క్లోజ్ క్వార్టర్స్ బ్యాటిల్ కార్బైన్స్ టెండర్‌లో భారత్ ఫోర్జ్ ప్రైమరీ బిడ్డర్ కాగా, తమ సంస్థ రెండో బిడ్డర్ అని తెలిపారు. ఈ ఒప్పందంపై సంతకాలు చేసే దశలో ఉన్నట్లు తెలిపారు. ఈ ఏడాది చివరి నాటికి లేదా వచ్చే ఏడాది ప్రారంభం నాటికి ఖరారవుతుందని ఆశిస్తున్నామని అన్నారు.

## 'సర్'లో తప్పుడు సమాచారం.. దేశంలోనే తొలిసారి కేసు నమోదు



**లక్నో:** ఓటర్ల జాబితా సవరణకు చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (సర్)లో ఒక కుటుంబం తప్పుడు సమాచారం ఇచ్చింది. దీంతో ప్రజాప్రాతినిధ్య చట్టంలోని సెక్షన్ 31 కింద సూపర్‌వైజర్ ఫిర్యాదు చేశారు. ఈ నేపథ్యంలో దేశంలోనే తొలిసారి ఆ కుటుంబంపై కేసు నమోదు చేశారు. ఉత్తరప్రదేశ్‌లోని రాంపూర్ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. నూర్జహాన్ కుటుంబం రాంపూర్‌లో నివసిస్తున్నది. ఆమె ఇద్దరు కుమారులైన అమీర్ ఖాన్, దానిష్ ఖాన్ చాలా కాలంగా దుబాయ్, కువైట్‌లో ఉంటున్నారు. కాగా, ఓటర్ల జాబితా అప్‌డేట్ కోసం చేపట్టిన 'సర్' ఫారమ్‌లో నూర్జహాన్ తప్పుడు సమాచారం ఇచ్చింది. తన కుమారులు రాంపూర్‌లో నివసిస్తున్నట్లు అందులో పేర్కొంది. ఫోర్జరీ సంతకాలు ఉన్న పత్రాలను బూత్ స్థాయి అధికారికి సమర్పించింది. మరోవైపు 'సర్' వివరాలు డిజిటలైజేషన్ సమయంలో నూర్జహాన్ ఇచ్చిన సమాచారం తప్పుగా గుర్తించారు. ఆమె కుమారుల సంతకాలు ఫోర్జరీ అని గ్రహించారు. దీంతో బీఎన్ఎస్‌తోపాటు ప్రజాప్రాతినిధ్య చట్టంలోని సెక్షన్ 31 కింద సూపర్‌వైజర్ ఫిర్యాదు చేశాడు. ఈ నేపథ్యంలో నూర్జహాన్ కుటుంబంపై పోలీసులు కేసు నమోదు చేశారు. అయితే 'సర్' ప్రక్రియలో తప్పుడు సమాచారం ఇచ్చినందుకు కేసు నమోదు కావడం దేశంలోనే ఇది తొలిసారి.

# కేసీఆర్, బీఆర్ఎస్ మీద ఏడ్వడం తప్ప నువ్వు చేసిందేంటి

హైదరాబాద్

సీఎం రేవంత్ రెడ్డిపై మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు నిప్పులు చెరిగారు. కనకపు సింహాసనం మీద కూర్చోబెట్టినంత మాత్రాన శునకం తన బుద్ధి మార్చుకోదని.. అలాగే రేవంత్ రెడ్డిని ముఖ్యమంత్రి సీట్లో కూర్చోబెట్టినా వెనుకటి గుణం మార్చుకోడు, మార్చుకోలేడు అని విమర్శించారు. రెండేళ్లుగా కేసీఆర్ మీద, బీఆర్ఎస్ పార్టీ మీద పడి ఏడ్వడం తప్ప నువ్వు చేసిందేముంది రేవంత్ రెడ్డి అని నిలదీశారు. విజయోత్సవాలు అంటూ విచ్చలవిడిగా తిరుగుతూ, వికృతంగా మాట్లాడటం వల్ల చేయనివి చేసినట్లు అయిపోవని సీఎం రేవంత్ రెడ్డిని ఉద్దేశించి హరీశ్‌రావు వ్యాఖ్యానించారు. అబద్దాలు ప్రచారం చేసినంత మాత్రాన, వాస్తవాలు మరుగున పడిపోవని అన్నారు. కేసీఆర్ అందించిన సంక్షేమ ఫలాలు ప్రజలు మరిచిపోరని తెలిపారు. బీఆర్ఎస్ హయాంలో ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని పచ్చి అబద్ధం చెబుతున్న రేవంత్ రెడ్డి.. 6,47,479 రేషన్ కార్డులు మంజూరు చేసింది అబద్ధమా అని ప్రశ్నించారు. గతంలో కార్డు మీద నాలుగు కేజీల బియ్యం మాత్రమే ఇస్తే, బీఆర్ఎస్ ప్రభుత్వం దాన్ని ఆరు కేజీలకు పెంచి, కుటుంబంలో ఎంత మంది ఉంటే అంత మందికి ఇచ్చింది అబద్ధమా అని నిలదీశారు. నల్లగొండ ప్రజల మీద కక్ష కట్టింది ఎవరు, ఎస్ ఎల్ బీ సీ ప్రాజెక్టును నెవర్ ఎండింగ్ ప్రాజెక్టుగా డిజైన్ చేసింది ఎవరు? ప్రాజెక్టును పడావు పెట్టింది ఎవరు? బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రూ. 3892 కోట్లు ఖర్చు చేసి, 11.48 కిలోమీటర్ల సొరంగం పనులు పూర్తి చేసింది నిజం కాదా? ఈ లెక్కలు మీ ప్రభుత్వం దగ్గర లేవా? పదే పదే ఎందుకు అబద్దాలు చెబుతున్నారు రేవంత్ రెడ్డి అని




నిలదీశారు. అనాలోచిత నిర్ణయాలు, నిర్లక్ష్యం, దుందుడుకు చర్యలతో ఇవాళ ఎస్ ఎల్ బీ సీని త్రిశంకు స్వర్గంలో పడేసింది మీరు కాదా అని సీఎం రేవంత్ రెడ్డిని హరీశ్‌రావు ప్రశ్నించారు. ఎలాంటి జాగ్రత్తలు తీసుకోకుండా, ఎలాంటి స్టడీ నిర్వహించకుండా 8 మంది అమాయకుల ప్రాణాలను బలి కొన్నది మీరు కాదా అని ప్రశ్నించారు. రెండేళ్లలో కొత్తగా ఒక్క ఎకరాకు నీళ్ళు ఇవ్వని నువ్వు ఇరిగేషన్ గురించి మాట్లాడితే ప్రజలకు ఇరిటేషన్ కలుగుతుందని అన్నారు. అక్రమంగా కృష్ణా నీళ్లను ఏపీ తరలించుకుపోతుంటే, అక్రమ ప్రాజెక్టులకు డీపీఆర్ లు తయారు చేస్తుంటే అడ్డుకోలేని రేవంత్ రెడ్డి.. బీఆర్ఎస్ మీద పడి ఏడుస్తున్నడని విమర్శించారు. కనీసం ఎస్ఎల్‌బీసీ సొరంగంలో చిక్కుకున్న శవాలను కూడా ఇప్పటికీ బయటకు తీయలేని దద్దమ్మ ప్రభుత్వం మీది అని మండిపడ్డారు.

రోమ్ తగలబడుతుంటే, ఫిడేల్ వాయించినట్లు.. అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందుల్లో ఉంటే..నువ్వు మాత్రం పాలన గాలికి వదిలి ఫుట్ బాల్ ఆడుతున్నవని సీఎం రేవంత్ రెడ్డిపై హరీశ్‌రావు మండిపడ్డారు. ఆటలాడటంపై ఉన్న శ్రద్ధ నీకు ప్రజా సమస్యల మీద, పరిపాలన మీద లేక పోవడం సిగ్గుచేటు అని విమర్శించారు. నువ్వు రాష్ట్రానికి ముఖ్యమంత్రివా లేక ప్రపంచ ఆటగాడివా అని ప్రశ్నించారు. భ్రమల నుంచి బయటికి వచ్చి చూడు రేవంత్ రెడ్డి అని హితవు పలికారు. నీ మోసాన్ని అన్ని వర్గాల ప్రజలు గుర్తించారు.. నీ చేతగాని పాలనను అన్ని వర్గాల ప్రజలు అసహ్యించుకుంటున్నరు.. నీ స్కాంల పాలనను ప్రతి ఒక్కరూ ఛీ కొడుతున్నరని అన్నారు. అందిన కాడికి దోచుకోవడం, అందరు కలిసి పంచుకోవడం ఇదే కదా మీరు చేసిందని ప్రశ్నించారు.

మూటలు, వాటాలు, కమీషన్లు ఇదే కదా మీకున్న విజన్ అని సీఎం రేవంత్ రెడ్డిని హరీశ్‌రావు ఎద్దేవా చేశారు. నలుదిక్కులా గద్దల్లా మారి భూములను ఖతం పట్టిస్తున్నరరని.. ముఖ్యమంత్రి, మంత్రులు కలిసి అందిన కాడికి దండుకుంటున్నరని అన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను అమలు చేయలేని చేతగాని సర్కారు మీది అని విమర్శించారు. కూట్లో రాయి తీయని రేవంత్ రెడ్డి మాట్లాడితే ప్రపంచ స్థాయి అంటుండటం హాస్యాస్పదమని అన్నారు. తెలంగాణ రైసింగ్ గ్లోబల్ సమ్మిట్ అంటూ.. ఎవరిని మభ్య పెడుతున్నవని ప్రశ్నించారు. ఇందులో ఎన్ని కోట్ల స్కాంకు ప్లాన్ వేసినవు. ఇందులో ఎవరి వాటా ఎంత అని నిలదీశారు. గాల్లో మేడలు కట్టడం, అబద్దాలు చెప్పి రంగుల ప్రపంచం చూపడం మానేసి.. పాలన మీద దృష్టి సారించాలని హితవు పలికారు.

# యదేచ్ఛగా బియ్యం అక్రమ రవాణా

**హైదరాబాద్ :** తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర సరిహ ద్దుల్లో ఉన్న 15 చెక్‌పోస్టులను ఎత్తివేయడంతో అక్రమంగా ధాన్యం రవాణా దందా మూడు పువ్వులు, ఆరు కాయలుగా సాగుతోంది. అధికారుల నిర్లక్ష్యం రాష్ట్ర రైతన్న పాలిట శాపంగా మారుతోంది. ఇతర రాష్ట్రా ల నుంచి ధాన్యం తరలి రాకుండా చర్యలు తీసుకోవాల్సిన అధికారులు చోద్యం చూస్తుండటంతో యథేచ్ఛగా అక్రమ ధాన్యం దందా కొనసాగు తోంది. ఒకటి, రెండుసార్లు అక్రమంగా వస్తున్న వరిధాన్యం లారీలను పట్టుకున్నప్పటికీ.. ముడుపుల బాగోతంతో చాలావరకు చూసీ చూడనట్లుగానే వదిలేస్తున్నారనే విమర్శలు వినిపిస్తున్నాయి. అంతేకాకుండా ధాన్యం అక్రమ రవాణా అడ్డుకట్టకు సివిల్ సప్లయ్ శాఖ రాష్ట్రంలోని 17 జిల్లాలలో 56 ఇంటర్నల్ చెక్ పోస్టులు ఏర్పాటు చేస్తామని, వాటిలో సీసీ కెమెరాలతో పాటు ఆకస్మిక తనీఖిలుంటాయని చెప్పినా.. ఆచరణ లేదనే విమర్శలు ఉన్నాయి. వానాకాలం సీజన్‌లో 65.96 లక్షల ఎకరాల్లో వరి సాగైందని, 159.15 లక్ష ల టన్నుల దిగుబడి వస్తుందని వ్యవసాయ శాఖ అంచనా వేసింది. ఈ ధాన్యంలో 75 లక్షల టన్నులను ప్రభుత్వం సివిల్ సప్లయ్ శాఖ ద్వారా సేకరించనున్నట్లు ప్రకటించింది. అందులోనూ 53 లక్షల టన్నులకు ఎఫ్‌సీఐ ద్వారా మద్దతు ధర ఏ గ్రేడ్‌కు రూ. 2,389, బీ గ్రేడ్ ధాన్యానికి రూ. 2,369 చొప్పున మద్దతు ధరకు కొనుగోలుకు కేంద్రం అనుమతి ఇచ్చింది. రాష్ట్ర ప్రభుత్వం సన్న ధాన్యానికి మద్దతు ధరకు అదనంగా మరో రూ. 500 బోనస్ రూపంలో అందిస్తుంది. రాష్ట్రంలో కురిసిన అకాల వర్షాలతో వేలాది ఎకరాల్లో పంట నష్టం వల్ల దిగుబడి తగ్గింది. రాష్ట్రంలోని రైస్ మిల్లులలో ధాన్యం నిల్వలు తగ్గిపోయాయి. దీంతో తెలంగాణకు చెందిన మిల్లర్లు, వ్యాపారుల కన్ను పక్క రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్రాలపై పడింది. ఆయా రాష్ట్రాల్లో దళారులను పెట్టుకుని.. వరిధాన్యం కొనుగోలు చేసి.. ఇక్కడికి అక్రమంగా తరలిస్తున్నారు. అయితే ఇంటర్ స్టేట్ చెక్ పోస్టులు ఏర్పాటు చేసి అక్రమంగా ధాన్యం రాకుండా అడ్డుకట్ట వేస్తామని ప్రభుత్వం ప్రకటించినప్పటికీ.. తాజాగా కర్ణాటక, ఏపీ నుంచి ధాన్యం లోడుతో రాష్ట్రానికి వచ్చిన లారీలు పట్టుబడుతున్నాయి. ఇతర రాష్ట్రాల నుంచి అక్రమ వడ్ల రవా ణా అరికట్టేందుకు రాష్ట్రంలోని 17 జిల్లాల్లో



56 ఇంటర్–స్టేట్ చెక్ పోస్టులను ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. అంతేకాదు చెక్ పోస్టుల్లో సీసీ కెమెరాలతో సర్వేలెన్స్ ఏర్పా టు చేసి, ఆకస్మిక తనిఖీలు చేస్తూ కట్టదిట్టమైన చర్యలు తీసుకుంటున్నామని, అగ్రిక ల్చర్, మార్కెటింగ్, కోఆపరేటివ్, పోలీసు శాఖల సమన్వయంతో ధాన్యం సేకరణ ప్ర క్రియను సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తిచేసినట్లు చెబుతున్నారు. అ యితే కర్ణాటక ధాన్యం లారీలపై ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు సవతి తల్లి ప్రేమను కనబరుస్తున్నారనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. తెలంగాణ– కర్ణాటక రాష్ట్రంలోని సరిహద్దు ప్రాంతమైన కృష్ణ వాసునగర్ చెక్‌పోస్టు వద్ద ఇటీవలనే అర్ధరాత్రి ఏడు ధాన్యం లారీలు రాగా ఒక లారీనే మాగనూరు పోలీసులు నల్లగట్టు సమీపంలో పట్టుకొన్నారు. దాన్ని పోలీస్ స్టేషన్‌కు తరలించి.. సంబంధిత ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికా రులకు సమాచారం అందించారు. ఆ అధికారులు మరుసటి రోజు వరిధాన్యం లోడును పరిశీలించి, ఎలాంటి చర్యలూ తీసుకోకుండానే కర్ణాటక పంపించారు. రాష్ట్రంలో రావాణాశాఖ ఆధ్వర్యంలో రాష్ట్ర సరిహద్దుల్లో 15 చెక్ పోస్టులు ఉండేవి. వాటిని తొలగించడం, సివిల్ సప్లయి అధికారులు సైతం ఏర్పాటు చేశామన్న ఇంటర్ స్టేట్ చెక్ పోస్టుల్లో సిబ్బంది పర్యవేక్షణ లో పించడం, కొన్ని చెక్ పోస్టుల్లో సిబ్బంది చేతివాటం ప్రదర్శించడంతోనే కర్ణాటక, ఏపీతో పాటు ఇతర రాష్ట్రాల నుంచి సైతం ధాన్యం వస్తున్నట్లు సమాచారం. సన్నధాన్యానికి ప్రభుత్వం 500 బోనస్ ఇవ్వడంతోనే ఇతర రాష్ట్రాల రైతులు తెలంగాణకు మొగ్గుచూపుతున్నట్లు సమాచారం. నిత్యం చెక్ పోస్టులపై మానిటరింగ్ చేయాల్సిన రాష్ట్ర ఉన్నతాధికారుల పర్యవేక్షణ లోపించడం, ఎన్‌ఫోర్స్ మెంట్ అధికారులు సైతం చోద్యం కారణంగా యథేచ్ఛగా ధాన్యం తెలంగాణకు వస్తుందనే విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికైనా సివిల్ సప్లయ్ ఉన్నతాధికారులు స్పందించి ఇతర రాష్ట్రాల నుంచి ధాన్యం రాకుండా పకడ్బందీ చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు. ఏపీ నుంచి ధాన్యం తెలంగాణకు రాకుం డా మిర్యాలగూడ డివిజన్ పరిధిలో వాడపల్లి, సాగర్ వద్ద ఇంటిగ్రేటెడ్ చెక్ పోస్ట్‌లను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. అయినప్పటికీ అక్రమ రవాణా ఆగడం లేదు. మిర్యాలగూడ మండలంలోని అలగడప గ్రామ సమీపంలో బుధవారం రాత్రి సమయంలో 11 లారీలను పట్టుకుని పోలీసులు కేసులు నమోదు చేశారు. అదే సమయంలో మరికొన్నింటిని వదిలేశారనే విమర్శలు వస్తు న్నాయి. గత యాసంగిలోనూ వాడపల్లి అం తర్‌రాష్ట్ర చెక్‌పోస్ట్ వద్ద ఏపీ నుంచి వచ్చిన 7 ధాన్యం లారీలను సీజ్ చేశారు. ఇప్పుడు మ ళ్లీ వానాకాలంలో పునరావృతమ వుతోంది. ఏపీ నుంచి వచ్చిన ఎనిమిది లారీలను ఖమ్మం జిల్లా నేలకొండపల్లి మండలం కట్టుకాసారం రైతులు గత సోమవారం పట్టుకున్నారు. గతేడాది కూడా వందలాది వరిధాన్యం లారీలు ఏపీ నుంచి కట్టుకాసారం మీదుగా తెలంగాణకు వచ్చాయి. పోలీసులు, సంబంధిత అధికారులకు సమాచారం అందించినా పెద్దగా ఫలితం లేకపోవడంతో.. నేరుగా రైతులే రంగంలోకి దిగి ఏపీ లారీలను అడ్డుకున్నారు. డ్రైవర్లు సమాధానం కూడా చెప్పకుం డా లారీలను అక్కడే వదిలి వెళ్లిపోయారు. ఇప్పటికైనా సివిల్ సప్లయ్ అధికారులు స్పందించి చెక్ పోస్టులను నిత్యం పర్యవేక్షణ చేస్తూ అక్రమంగా ధాన్యం రాకుండా అడ్డుకట్ట వేస్తారా..? లేకుంటే నిమ్మకు నీరెత్తనట్లు వ్యవహరిస్తూ తెలంగాణ రైతాంగానికి అన్యాయం చేస్తారా? అనేది చూడాలి మరి!

# ప్రధాన పార్టీలకు రెబల్స్ బెడద

**హైదరాబాద్ :** సర్పంచ్ ఎన్నికల మూడో విడత నామినేషన్ల స్వీకరణ శుక్రవారంతో ముగిసింది. రాజకీయ పార్టీలు అన్ని పంచాయ తీల్లో తమ గెలుపు గుర్రాలను బరిలోకి దించాయి. ప్రధాన పార్టీలకు రెబల్స్ బెడద యథావిధిగా ఉంది. వీరే కాకుండా ఇండిపెండెంట్లుగా మరికొందరు పోటీలో నిలబడ్డారు. వీరితో నామినేషన్లను ఎలా ఉపసంహరింపజే యాలన్న దానిపై ముఖ్య అభ్యర్థులు తలలు పట్టుకుంటు న్నారు. రెబల్స్కు, స్వతంత్ర అభ్యర్థులకు తాయిలాల ఆశ చూపేందుకు సిద్ధమయ్యారు. ఇక, ఓటర్లను ప్రసన్నం చేసుకోవడం అభ్యర్థులకు పెద్ద టాస్కా మారింది. ఓటర్లు దేనికి లొంగుతారో, వారిని ఎలా ప్రలోభాలకు గురిచేయా లన్న ఆలోచనలో మునిగిపోయారు. ఇబ్రహీంపట్నం నియోజ కవర్గంలో మొత్తం 75 గ్రామ పంచాయతీలకు మూడో విడతలో ఎన్నికలు జరగనున్నాయి. వీటిలో మెజార్టీ స్థానాలు దక్కించుకోవడమే లక్ష్యంగా కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ, సీపీఎం వంటి పార్టీలు వ్యూహాలు రచిస్తున్నాయి. ఓటరు మహాశయులను తమవైపు తిప్పుకునేందుకు ప్రయత్నాలు స్టార్ట్ చేశారు. ఇప్పటికే ఇంటింటి ప్రచారం మొదలు పెట్టారు. గెలుపే ధ్యేయంగా ర్యాలీలు తీస్తూ తమ బలాన్ని ప్రదర్శిస్తు న్నారు. నియోజకవర్గంలోని చాలా గ్రామాల్లో చతుర్ముఖ పోటీ ఉండే అవకాశం ఉంది. ఇబ్రహీంపట్నం మండలంలో బీఆర్ఎస్, అబ్దుల్లాపూర్మెట్లో కాంగ్రెస్, మంచాల మండలంలో సీపీఎం, యాచారం మండలంలో బీజేపీ తమ సత్తా చాటాలనుకుంటున్నాయి. సర్పంచ్ ఎన్నికల్లో పార్టీల సింబల్స్



ఉండనప్పటికీ... రాజకీయ వేడి మాత్రం ఖాయంగా ఉంది. ఆయా పార్టీలకు బలమైన పునాదులున్న గ్రామాల్లో విజయమే లక్ష్యంగా అభ్యర్థులను రంగంలోకి దించారు. ఆరుట్ల, పోల్కంపల్లి, రాయపోల్, తులేకలాన్, తులేఖుర్దు, మేడిపల్లి, నందివనపర్తి, లోయపల్లి, రంగాపూర్, జాపాల వంటి గ్రామాల్లో హోరాహోరీ పోరు ఉండనుంది. కొన్ని గ్రామాల్లో కాంగ్రెస్ వర్సెస్ బీఆర్ఎస్, మరికొన్ని గ్రామాల్లో బీజేపీ వర్సెస్ సీపీఎం మధ్య ప్రధాన పోటీ ఉండనుంది. ఇబ్రహీంపట్నం మండలంలో బీఆర్ఎస్, అబ్దుల్లాపూ ర్మెట్లో కాంగ్రెస్, మంచాల మండలంలో సీపీఎం, యాచారం మండలంలో బీజేపీ తమ సత్తా చాటేందుకు సిద్ధమయ్యాయి. సర్పంచ్ ఎన్నికల్లో మహిళలకే ప్రభుత్వం పెద్దపీట వేసింది. దాదాపు మెజార్టీ గ్రామాల్లో సర్పంచ్, వార్డు సభ్యుల విషయంలో మహిళలకే ప్రాధాన్యం దక్కింది. అన్ని పార్టీలు ఈసారి సింహభాగం యువతకే టికెట్లు కేటాయించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ, సీపీఎం వంటి పార్టీలు యువ రక్తానికే

## 'ప్రపంచంలో రోల్ మోడల్‌గా గ్లోబల్ సమ్మిట్'

-**మొదటిపేజీ తరువాయి**

పరిశీలించారు. అనంతరం అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడారు. ఈ సమ్మిట్‌కు దేశవిదేశాల నుంచి అనేక రంగాల్లో విశేషగుర్తింపు పొందిన దిగ్గజాలను ఆహ్వానించడం జరిగిందన్నారు. 'లక్ష్యాలు, ఆలోచనలను ఈ సమ్మిట్‌లో వివరించబోతున్నాం. గౌరవ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిగారి సూచనల మేరకు ఈ రోజు సమ్మిట్ ఏర్పాట్లను పరిశీలించడం జరిగిందని, గడువులోగా పూర్తిస్థాయి ఏర్పాట్లకు ముమ్మర చర్యలు తీసుకుంటున్నాం. తెలంగాణ ప్రగతి దేశంలో ఉన్న రాష్ట్రాలతో కాదు, ప్రపంచంలో అభివృద్ధి చెందిన దేశాలతో పోటీపడే విధంగా గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో ఇందిరమ్మ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రణాళికాబద్దంగా వ్యవహరిస్తోంది .తెలంగాణ రాష్ట్రాన్ని భారత దేశంలోనూ, ప్రపంచ స్థాయిలో అగ్రస్థానంలో నిలిపేందుకు గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలో తెలంగాణ రైజింగ్ – 2047 విజన్ తో ప్రజా ప్రభుత్వం ముందుకు సాగుతోంది. 2035 నాటికి తెలంగాణ ఆర్థిక వ్యవస్థను ఒక ట్రిలియన్ డాలర్ ఎకానమీగా వృద్ధి సాధించాలనే లక్ష్యంతో పనిచేస్తున్నాం. 2047 నాటికి మూడు ట్రిలియన్ డాలర్ల లక్ష్యం సాధించాలని ప్రభుత్వం ప్రణాళికలు రూపొందిస్తుందన్నారు. సమ్మిట్‌పై ఇండిగో విమానాల రద్దు ప్రభావం ఏమాత్రం చూపదని గౌరవ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిగారు దీనిపై ఎప్పటికప్పుడు వచ్చే అతిధులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పరిశీస్తున్నాం' అని పేర్కొన్నారు.

## పేదల ఆకలి తీర్చడమే ప్రభుత్వ లక్ష్యం

-**మొదటిపేజీ తరువాయి**

ఇస్తానని మాట ఇచ్చి కేసీఆర్ మోసం చేశారు. యూపీఏ హయాంలో తెలంగాణలో 25 లక్షల ఇళ్లు మంజూరు చేశారు. ఇప్పుడు తెలంగాణలో 4 లక్షలకు పైగా ఇళ్లు కడుతున్నాం. పదేళ్ల కేసీఆర్ పాలనలో ఎన్ని ఇళ్లు ఇచ్చారో చెప్పాలి. కాంగ్రెస్ పాలనలో పేదలకు న్యాయం జరుగుతుంది. కాంగ్రెస్ గెలిస్తే కరెంట్ ఉండదన్నారు. 24 గంటలపాటు ఉచిత విద్యుత్ ఇచ్చిన ఘనత మాదే. ఉచిత కరెంట్ పేటెంట్ కాంగ్రెస్‌దే. పేదలంటే కేసీఆర్‌కు ఇష్టం ఉండదు. రైతులను కేసీఆర్ మోసం చేశారు' అని సీఎం రేవంత్‌రెడ్డి విమర్శించారు.

**ముంచే రోజులొస్తాయి..**

'మంచిరోజులు వస్తాయని కేసీఆర్ అంటున్నారు. పదేళ్ల దోపిడీ ఇంకా చాల్లేదా కేసీఆర్?. ఆయన మళ్లీ అధికారంలోకి వస్తే మనల్ని ముంచే రోజులొస్తాయి. అసెంబ్లీ ఎన్నికల్లో ప్రజలు బండకేసి కొట్టింది గుర్తులేదా..? అయినా.. మీ కుమారుడే మీకు పెద్ద గుదిబండ. కేటీఆర్ ఉన్నంతకాలం బీఆర్ఎస్‌ను ప్రజలు బండకేసి కొడుతూనే ఉంటారు. కేసీఆర్ ఓడిపోయాకే ప్రజలకు మంచి జరిగింది. గతంలో మంత్రులు, ఎమ్మెల్యేలనూ ఆయన కలవలేదు. ఫామ్‌హౌస్, ప్రగతి భవన్‌కు ఎవరినీ రానివ్వలేదు. ఇప్పుడు సర్పంచ్‌లు, వార్డు మెంబర్లనూ కలుస్తున్నారు. యువతకు 60 వేల ఉద్యోగాలు ఇచ్చాం. భవిష్యత్‌లో మరో 40 వేల ఉద్యోగాలు భర్తీ చేస్తాం. ఎస్ఎల్‌బీసీను కేసీఆర్ పదేళ్లపాటు పట్టించుకోలేదు, నిర్లక్ష్యం చేశారు. ఎస్ఎల్‌బీసీ ఆగిందని మామ, అల్లుడు డ్యాన్సులు చేస్తున్నారు. ఎవరు అడ్డుపడ్డా ఎస్ఎల్‌బీసీను పూర్తిచేసి తీరుతాం' అని సీఎం రేవంత్‌రెడ్డి వ్యాఖ్యానించారు.

## మా విజన్‌తో ప్రపంచ దృష్టిని ఆకర్షిస్తాం

-**మొదటిపేజీ తరువాయి**

మొదటి రోజు 8న అభిజిత్ బెనర్జీ, ట్రంప్ డైరెక్టర్ ఆఫ్ ట్రంప్–మీడియా అండ్ టెక్నాలజీస్ గ్రూప్ నుంచి ఎరిక్ స్వేడర్, కర్ణాటక డిప్యూటీ సిఎం డీ కె శివ కుమార్, నోబెల్ బహుమతి గ్రహీత కైలాష్ సత్యార్థి, కిరణ్ మజుందార్, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ప్రసంగాలు ఉంటాయి' అని పేర్కొన్నారు.

**ఏర్పాట్లపై సీఎం రేవంత్ ఆరా..**

తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌లో పాల్గొనే అతిథులు, డెలిగేట్స్‌కు కల్పించే సదుపాయాలతో పాటు ఏర్పాటు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు, భోజన వసతి, ఫైర్ సేఫ్టీ తదితర అంశాలపై అధికారులను అరా తీశారు సీఎం రేవంత్.

## 14 ఫ్యూచర్ సిటీకి గ్లోబల్ టచ్

**హైదరాబాద్ :** తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్మిస్తున్న 'భారత్ ఫ్యూచర్‌సిటీ'కి అంతర్జాతీయ గుర్తింపు లభించనుంది. 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమిట్ 2047'కి ఆతిథ్యం ఇవ్వడం ద్వారా ఈ భవిష్య నగరం ప్రపంచ దృష్టిని ఆకర్షించనుంది. రంగారెడ్డి జిల్లాలో 30 వేల ఎకరాల్లో అంతర్జాతీయ ప్రమాణాలతో ఈ నగరాన్ని తీర్చిదిద్దుతున్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన 'భారత్ ఫ్యూచర్‌సిటీ'కి అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు లభించనుంది. 'తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమిట్ 2047'కి ఆతిథ్యం ఇవ్వడం ద్వారా ఈ భవిష్య నగరం ప్రపంచ దృష్టిని ఆకర్షించనుంది. ఎన్నో ఆశలు, ఆకాంక్షలు, భారీ అంచనాలతో రంగారెడ్డి జిల్లాలోని మీర్‌ఖాన్‌పేట– ముచ్చర్ల పరిధిలో దాదాపు 30 వేల ఎకరాల విస్తీర్ణంలో ఈ ఫ్యూచర్‌సిటీని అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా తీర్చిదిద్దుతున్నారు. మరిన్ని దేశీయ, విదేశీ పెట్టుబడులను ఆకర్షించడమే లక్ష్యంగా ప్రభుత్వం ఎంతో సాహసోపేతంగా ఈ గ్లోబల్ సమిట్‌ను ఈ భావినగరిలోనే ఏర్పాటు చేసింది. ఈ సదస్సు కోసం దేశ, విదేశాల నుంచి అత్యున్నత స్థాయి ప్రతినిధులు ఇక్కడికి రానున్నారు. హైదరాబాద్, సికింద్రాబాద్ జంట నగరాల తరువాత, ఐటీ రంగం రాకతో సైబరాబాద్ మూడో నగరంగా ఎలా ఏర్పడిందో.. ఇప్పుడు అదే స్థాయిలో నాలుగో నగరంగా ఈ ఫ్యూచర్‌సిటీని ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా అభివృద్ధి చేస్తోంది. ఈ ప్రాంతంలో నిరంతరం అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగేందుకు వీలుగా ప్రత్యేకంగా ఫ్యూచర్‌సిటీ డెవలప్‌మెంట్ అథారిటీని కూడా ఏర్పాటు చేసింది. ఈ భావినగరంలో అత్యాధునిక మౌలిక వసతులు కల్పించనున్నారు. ఇప్పటికే యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ భవనాలు నిర్మాణంలో ఉండగా.. త్వరలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఏఐ విశ్వవిద్యాలయం, వాటికి అనుబంధంగా పరిశోధన, ఇంక్యుబేషన్ కేంద్రాలు రాబోతున్నాయి. వీటితో పాటు పారిశ్రామిక పార్కులు, ఐటీ, ఫార్మా సంస్థలు, గ్లోబల్ కెపాసిటీ సెంటర్ల కార్యకలాపాలు, అలాగే వారాంతపు ఆటవిడుపు కోసం గేమింగ్ జోన్లు, వినోద కేంద్రాలను కూడా ఏర్పాటు చేయాలని యోచిస్తున్నారు. ఫ్యూచర్‌సిటీ స్థానం, కనెక్టివిటీ గురించి చూస్తే ఇది 56 గ్రామాలు, 765 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో నిర్మితమవుతుంది. శంషాబాద్ విమానాశ్రయం నుంచి ఔటర్ రింగ్ రోడ్డు (రాఖీఖీ) వెంట రావిర్యాల మీదుగా ఈ నగరానికి సుమారు 40 కి.మీ. దూరం ఉంటుంది. ఇక్కడికి మెరుగైన రవాణా సౌకర్యం కోసం కొత్తగా 41 కి.మీ. మేర గ్రీన్‌ఫీల్డ్ రహదారిని నిర్మిస్తున్నారు. అదేవిధంగా శ్రీశైలం జాతీయ రహదారి మార్గంలో తుక్కుగూడ నుంచి కేవలం 20 కి.మీ. దూరంలోనే ఈ ఫ్యూచర్‌సిటీ ఉంది. గ్లోబల్ సమిట్ వేదికను మీర్‌ఖాన్‌పేటలోని అమెజాన్ డేటా కేంద్రం కంటే ముందే ఏర్పాటు చేశారు. ఈ వేదిక శంషాబాద్ విమానాశ్రయం నుంచి కేవలం 33 కి.మీ. దూరంలో ఉండగా.. ప్రయాణ సమయం సుమారు 45 నిమిషాలు. అయితే, హైదరాబాద్ నగరం నుంచి (పీవీ ఎక్స్‌ప్రెస్ వే మీదుగా) వెళ్లడానికి గంటకు పైగా, ఎంజీబీఎస్ నుంచి బస్సులో సుమారు గంటన్నర సమయం పడుతుంది.

## ఏం చేశారని ప్రజాపాలన విజయోత్సవాలు జరుపుతున్నారు.. రేవంత్ ప్రభుత్వంపై కిషన్‌రెడ్డి ఫైర్

**యాదాద్రి :** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ప్రజాపాలన విజయోత్సవాలు ఎందుకోసం నిర్వహిస్తోందని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ప్రశ్నించారు. ప్రజాతీర్పును వంచించినందుకు ఈ విజయోత్సవాలు జరుపుతున్నారా? అని నిలదీశారు. ఇవాళ(శనివారం) భువనగిరిలో కిషన్‌రెడ్డి పర్యటించారు. పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం మీడియాతో మాట్లాడారు కిషన్‌రెడ్డి. కల్యాణ లక్ష్మిలో భాగంగా తులం బంగారం ఇవ్వనందుకా..?%ా% మహిళకు రూ. 2500 ఇవ్వనందుకా..? ప్రజాపాలన విజయోత్సవాలు అని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో మొత్తం తెలంగాణ రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశారని ఆరోపణలు చేశారు. భూములు అమ్మి ఉద్యోగులకు జీతాలు ఇస్తున్నారని విమర్శించారు. పదవీ విరమణ పొందిన ఉద్యోగులకు బెనిఫిట్స్‌ను భూములు అమ్మే ఇస్తున్నారని ఆక్షేపించారు. ఎన్టీపీసీ నుంచి విద్యుత్‌ను కొనుగోలు చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు ఆసక్తి చూపించడం లేదని ప్రశ్నల వర్షం కురిపించారు. రీజనల్ రింగ్ రోడ్డు 50 శాతం పనుల కోసం కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలపనుందని ప్రస్తావించారు.

# వైద్యం కోసం వచ్చిన ప్రజలకు అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆకలి తీర్చినా వైట్ అండ్ వైట్ క్లాత్ షోరూం యజమాని గజ్జి మధు

సామాన్యుడి అస్త్రం జనగామదేశం మనకేమిచ్చింది కాదు దేశానికి మనమేం చేసామన్నదే ముఖ్యం సమాజంలో మనలా జీవిస్తున్న మతిస్థిమితం లేని నిరాశ్రయులకు అనాధలకు నిరుపేద కుటుంబాలకు చేయితనందిద్దాం ఉండడానికి నీడ కట్టుకోవడానికి బట్ట త్రాగడానికి నీరు ఆహారం అందిద్దాం జనగామ అమ్మ ఫౌండేషన్ సేవా కార్యక్రమంలో భాగస్వాములవుదాం రండి కదలి రండిజనగామ వైట్ అండ్ వైట్ క్లాత్ షోరూం యజమాని ఆసుపత్రి వద్ద వైద్యం కోసం వచ్చిన ప్రజలకు మహా అన్న సమర్పణ మానవత్వాన్ని చాటుకున్నారుఈ సందర్భంగా జనగామ అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంతెన మణికుమార్ ప్రధాన కార్యదర్శి వంగ భీమ్ రాజు మాట్లాడుతూ జనగామ అమ్మ ఫౌండేషన్ ఆలోచన ఆశయంలో గజ్జి మధు నిరంతరం ఆకలి చావులు లేకుండా నియంత్రణ లక్ష్యంగా మహా అన్న సమర్పణ





కార్యక్రమానికి నిరంతరం తమ వంతు సహాయ సహకారాలు అందిస్తూ మానవత్వాన్ని చాటుకున్నారని ప్రతి ఒక్కరు సందర్భం ఏదైనా కానీ భారతదేశంలో ఆకలి చావులు లేకుండా నియంత్రణే లక్ష్యంగా మేము మీ గ్రామస్థాయి పట్టణ స్థాయిలో ప్రజలు యువత కలిసికట్టుగా సామాజిక సేవా కార్యక్రమంలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారుఈ సేవా కార్యక్రమంలో అమ్మ ఫౌండేషన్ వైస్ ప్రెసిడెంట్ కొయ్యడా రవి బింగి నరసింహులు, గునిగంటి నర్సింగరావు, పండుగ నరేష్ ఎండి అప్రోచ్, ఎండి యాకూబ్, హరీష్ నిరంజన్, శ్రీనివాసపురం రాజు ముదిరాజ్ రాజు తదితరులు పాల్గొన్నారు

## అంబేద్కర్ విగ్రహానికి కి పూలమాలవేసి నివాళు లర్పించిన జనగామ డిసిపి





సామాన్యుడి అస్త్రం జనగామభారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా జనగామ డిసిపి రాజమహేంద్రనాయక్ స్థానిక జనగాం బస్టాండ్ చౌరస్తా లో అంబేద్కర్ విగ్రహం వద్ద పూలమాల వేశారు ఈ సందర్భంగా అంబేద్కర్ సేవలను స్మరించుకున్నారు.సమాజంలో సమానత్వం, న్యాయం, హక్కుల సాధన కోసం అంబేద్కర్ చేసిన పోరాటం స్ఫూర్తిదాయకమని డిసిపి పేర్కొన్నారు. ప్రతి ఒక్కరు ఆయన అడుగుజాడల్లో నడిచి సమాజ అభివృద్ధికి కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో పోలీసు అధికారులు, సిబ్బంది, స్థానిక ప్రజలు పాల్గొని అంబేద్కర్‌కు నివాళులు అర్పించారు

## బీసీల అనైక్యతే బీసీలకు శాపం సామాన్యుడు అస్త్రం ఖమ్మం



బీసీల అనైక్యతే బీసీలకు శాపమని బీసీల సమస్యల సాధనకై బీసీలంతా కలిసి పోరాడాలని బీసీ జేఏసీ నాయకులు కొవ్వూరు నాగేశ్వరరావు వర్దబోయిన బాబు కోరారు..బీసీ రిజర్వేషన్లు అమలు చేయలేదని మనస్తాపం తో ఆత్మహత్య చేసుకున్న సాయి ఈశ్వరాచారి ఫొటోకు శనివారం బీసీ సంఘాల ఆధ్వర్యంలో పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీల కు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని ఆశపెట్టి ఉన్న రిజర్వేషన్లు ను పదిహేడు శాతానికి కుదించాడని బీసీలలో అనైక్యత కారణంగానే రాజకీయ పార్టీలు నాయకులు బీసీలను మోసం చేస్తున్నారని వారు తెలిపారు.. రాష్ట్ర జనాభాలో అరవై శాతం ఉన్న బీసీలను వివిధ ప్రలోభాలకు గురిచేసి బీసీలను అనగతొక్కుతున్నారని వారు అన్నారు.. రాబోయే కాలంలో బీసీలంతా ఏకమై రాజ్యాధికారాన్ని సాధించే దిశగా ఎస్సీ ఎస్టీ వర్గాలను కలుపుకుని పోరాడాలని వారు కోరారు..యువకులు ఆవేశాలకు లోనై ఆత్మహత్య లు చేసుకోవద్దని సంయమనంతో సమస్యల సాధనకై పోరాడాలని వారు కోరారు...ఆత్మహత్య చేసుకున్న ఈశ్వరాచారి ఆత్మకు ప్రశాంతత చేకూరాలని రెండు నిముషాలు మౌనం పాటించి సంతాపం తెలిపారు.. ఈ కార్యక్రమంలో బీసీ సంఘాల నాయకులు ముదిగొండ నాగేశ్వరరావు మోరెబోయిన కృష్ణ దేసిన్ని గణేష్ కంభంపాటి రంగారావు లెళ్ల నర్సింహారావు ఎస్సీ సంఘ్ నాయకులు కోవెల రామారావు ఇటికాల రాజు మరియు వాజినేపల్లి ధరగయ్య సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# జనగామ అమ్మ క్యాంటీన్

సామాన్యుడి అస్త్రం జనగామనిజాంపేట్ కార్పొరేటర్ శ్రీ కాసాని శిరీష పుట్టినరోజు సందర్భంగా ఇంద్రాల లక్ష్మి ఆధ్వర్యంలో గ్రీన్ మార్కెట్ పరిసర ప్రాంతాల్లో నివసిస్తున్న నిరుపేద కుటుంబాల వద్ద అల్పాహారం నిర్వహించి ఘనంగా జన్మదిన వేడుకలు జరిపించారుఈ సందర్భంగా జనగామ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంతెన మణికుమార్ ప్రధాన కార్యదర్శి వంగ భీమ్ రాజు మాట్లాడుతూ జనగామ అమ్మ ఫౌండేషన్ ఆలోచన ఆశయంలో ఈరోజు పుట్టినరోజు జరుపుకుంటున్న శ్రీ కాసాని శిరీష కి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన అమ్మ ఫౌండేషన్ టీం ప్రతి ఒక్కరు పుట్టినరోజు పెళ్లిరోజు వేడుకల సందర్భంగా నిరాశ్రయులకు నిరుపేద కుటుంబాలకు అనాధలకు ఒక పూట ఆకలి తీర్చి జరుపుకోవాలని భారతదేశంలో ఆకలి చావులు లేకుండా నియంత్రణ లక్ష్యంగా ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలని ప్రజలకు యువతకు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమాన్ని ముందుండి నడిపించిన ఇంద్రల లక్ష్మి





తుంగ సతీష్ కి ధన్యవాదాలు

## నాడు నరసాపురం నేడు దిరిసిన పల్లి బాధితుల పై దాడులు,తప్పుడు నివేదికలు


!లిబాధితులపై దాడులకు రెచ్చగొట్టడమే కాకుండా, కలెక్టర్ కు తప్పుడు నివేదిక ఇచ్చిన మైనింగ్ ఏడి , ఎమ్మార్వోపై చర్యలు తీసుకోవాలి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజా శ్రీను సామాన్యుడి అస్త్రం రంపచోడవరం. నరసాపురం మెటల్ క్వారీ వలన పంట పొలాలు నష్టపోతున్నాయని, ఇల్లు పగుళ్ళు వస్తున్నాయని, టీవీలు పాడైపోతున్నాయని గతంలో నరసాపురం గ్రామానికి చెందిన బాధితులు ఫిర్యాదు చేసినప్పుడు బాధితుల ఘోషను పట్టించుకోకుండా క్వారీ కి అన్ని అనుమతులు ఉన్నాయని సాకుతో బాధితుల యొక్క సమస్యను పరిష్కరించకుండానే గతంలో మైనింగ్ ఏడి, రంపచోడవరం తాసిల్దార్ తప్పుడు నివేదికలు ఇవ్వటం జరిగిందని. ప్రస్తుతం ఇదే అంశంపై దిరిసనపల్లి గ్రామానికి చెందిన కొంతమంది ఆదివాసులు కూడా క్వారీ వల్ల ఇబ్బంది కలుగుతుందని గత కొన్ని రోజులుగా అధికారులకు ఫిర్యాదులు చేయటం వలన ఫిర్యాదును తప్పుదోవ పట్టించడానికి గ్రామంలోని కొంతమందిని రెచ్చగొట్టి ఫిర్యాదుర్దారులను బెదిరిస్తూ స్థానిక మైనింగ్ మరియు రెవెన్యూ డిపార్ట్మెంట్ నూరు పోసిందని, అనుకున్న ప్రకారమే ఫిర్యాదు చేసిన వాళ్ళని బెదిరించి తెల్ల పేపర్ల మీద సంతకాలు చేయించారని. ధైర్యంగా నిలబడిన బల్లెం గంగాభవాని కుటుంబాన్ని గ్రామ వెలువేత వేసి బెదిరించడం జరిగిందని. దీనిపై కూడా పోలీసు అధికారులకు ఐటిడి అధికారులకు జిల్లా కలెక్టర్ గారికి గత నెల 19 వ ఫిర్యాదు చేయడం జరిగిందని. అప్పుడే పోలీసు అధికారులు స్థానిక అధికారులు చర్యలు తీసుకొని ఉండుంటే సమస్య గొడవల వరకు వచ్చేది కాదని, మళ్లీ 24వ తేదీన బాధితులు మరియు ఆదివాసి సంక్షేమ పరిషత్ ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి వారికి ఫిర్యాదు చేయడంతో అదే రోజు దిరిసిన పల్లి గ్రామానికి ఎంక్వైరీ పేరుతో మైనింగ్ ఏడి రంపచోడవరం తాసిల్దార్ మరియు కొంతమంది సిబ్బంది వచ్చినప్పుడు తాను అక్కడే ఉన్నానని ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తెలియజేశారు. అధికారులు మరియు మైనింగ్ మాఫియా పన్నిన కుట్ర ప్రకారమే ఫిర్యాదురాలపై మరియు వారికి అండగా ఉన్న నాయకులపై ప్లాన్ ప్రకారం దాడి చేయించడం కాకుండా 24వ తేదీన చేసిన ఎంక్వైరీలో ఎటువంటి గ్రామ బహిష్కరణ జరగలేదని,



క్వారీ వల్ల ఎటువంటి ఇబ్బంది జరగటంలేదని జిల్లా కలెక్టర్ కు తప్పుడు నివేదిక ఇవ్వడాన్ని బాధితులు మరియు ఆదివాసి సంక్షేమ పరిషత్ తీవ్రంగా ఖండిస్తుందని ఆయన అన్నారు. క్వారీ కి అన్ని అనుమతులు ఉంటే మైనింగ్ మాఫియా స్థానిక అధికారులను ఎందుకు డబ్బులతో మేనేజ్ చేస్తుందని ఆయన ప్రశ్నించారు. సమస్య కళ్ళు ముందు కనిపిస్తున్న అధికారుల సమస్య ఏమి లేదంటూ పై అధికారులకు నివేదికలు ఇవ్వటం చూస్తా ఉంటే వీరికి ఏ స్థాయిలో ముడుపులు అందుతున్నాయో అర్థం అవుతున్నాయి అని. గతంలో నర్సాపురం లో ఎంక్వైరీ పేరుతో వచ్చినప్పుడు కూడా కొంతమంది గ్రామస్తులను రెచ్చగొట్టి బాధితులపై దాడులు చేయించారని, అదే ప్లాన్ ను దిరిసనపల్లి గ్రామంలో కూడా అమలు పరిచారని దీని వెనకున్న అధికారులును అంత తేలిగ్గా వదిలి పెట్టేది ఉండదని ఎలాంటి దాడులు జరిగిన బాధితులకు న్యాయం జరిగే వరకూ వారి తరఫున ఆదివాసి సంక్షేమ పరిషత్ పోరాటం చేస్తూనే ఉంటుందని ఆయన తెలియజేశారు. ఈ మేరకు బాధితులు మైనింగ్ ఏడి కలెక్టర్కు ఇచ్చిన తప్పుడు నివేదికను ఆదివాసి సంక్షేమ పరిషత్ కు అందజేసినట్లు ఆయన తెలియజేశారు. నష్టపోతున్న బాధితులకు న్యాయం చేయకుండా అధికారులకు ముడుపులు ఇస్తూ క్వారీ నడిపిస్తున్న వారిపై న్యాయపరంగా ముందుకు వెళ్తామని ఈ సందర్భంగా తెలియజేశారు. బాధితులకు జరుగుతున్న అన్యాయంపై ఈనెల 8వ తేదీన జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట శాంతియుత నిరసన తెలియజేస్తున్నట్లు ఆయన ఈ సందర్భంగా తెలియజేశారు. ఇట్లు కుంజ శ్రీను ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి.

## కాఫీ పండ్ల రకాల బట్టి గ్రేడ్ నిర్ధారించాలి

**సామాన్యుడి అస్త్రం పాడేరు** అల్లూరి సీతారామరాజు జిల్లా కాఫీ పండ్ల రకాలు బట్టి గ్రేడ్లు నిర్ధారించాలని అధికారులను ఆదేశించారు. శనివారం రాత్రి చింతపల్లి ఎకో పల్పిశీగ్ యూనిట్ను ఇన్చార్జి జాయింట్ కలెక్టర్, పాడేరు ఐటీడీఏ పీవో తిరుమణి శ్రీ పూజ సందర్శించారు. ఈ సందర్భంగా భాగంగా కాఫీ పండ్లను, పార్చమెంట్ను డ్రాయింగ్ యార్డ్స్ పరిశీలించారు. పండ్ల గ్రేడ్ల ప్రకారం పార్చ్మెంట్ మరియు డ్రాయింగ్ చేయాలని



ఆదేశించారు. అరకు కాఫీకి అత్యున్నత ప్రాధాన్యత ఉందని దానికి తగినట్లుగా రైతులు కష్టపడి లాభాలు అర్జించాలని సూచించారు. ప్రభుత్వం తరఫున ఎటువంటి సహాయ సహకారాలు కావాలన్నా అందిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో రిటైర్డ్ కాఫీ ఏడి జి అప్పలనాయుడు, మాక్స్ ప్రెసిడెంట్, మ్యాక్స్ కోస అధికారి, బోర్డు మెంబర్స్, కాఫీ సిబ్బంది, ఎఫ్ సి ఎస్ పెద్దబయలు, లైసెన్ వర్కర్స్ తదిపర్లు పాల్గొన్నారు.

## మల్లన్న స్వామి మరియు ఎల్లమ్మ తల్లీ పేరుతో స్మశాన వాటిక కబ్జా...



**అస్త్రం, మియాపూర్ :** మియాపూర్ మదినగూడ విలేజ్ లోని కురుమ సంఘం స్మశాన వాటికలో భారీ షెడ్లు వేసి అద్దెలకిచ్చే నేపథ్యంలో అక్రమాలకు తెర లేపారు, చర్యలు తీసుకోవాల్సిన మున్సిపల్ అధికారులు కానీ రెవిన్యూ అధికారులు కానీ ఇటువైపు కన్నెత్తి చూసిన పాపను పోలేదు వారికింత వీరికింత అన్న చందాన అధికారులు వ్యవహరిస్తున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఆ ప్రాంతంలో టీ రోడ్డు ఉండడంవల్ల భవిష్యత్తులో ట్రాఫిక్ జామ్ ఏర్పడే అవకాశం లేకపోలేదు అక్రమంగా నిర్మిస్తున్న షెడ్లని తొలగించాలని ఎన్ని ఫిర్యాదులు చేసిన అధికారులు పట్టించుకోవటం లేదని స్థానికులు తెలిపారు. మనిషి మరణాంతరం ప్రశాంతంగా దహన సంస్కారాలు చేయాల్సిన ప్రదేశంలో కూడా కమర్షియల్ షెడ్లేసి అక్రమ సంపాదనకు తెర లేపుతున్న వీరిపై కట్టిన చర్యలు తీసుకోవాలని మండల రెవెన్యూ అధికారికి అలాగే మున్సిపల్ అధికారులకు, హైడ్రాధికారులకు స్థానికులు ఫిర్యాదు చేశారు. ఎట్టి పరిస్థితిలో ఈ షెడ్లను తొలగించాలని వారు డిమాండ్ చేస్తున్నారు.మన వేదాలు పురాణాలు స్మశాన వాటికలో వచ్చే డబ్బులను దేవాలయాలకు వాడద్దు అని చెబుతున్న పెడచెవిన వేసి దేవుడి పేరు చెప్పి, సంఘం పేరు చెప్పి సొంత ఖర్చులకు వాడుకుంటున్నారని ఆరోపణలు వస్తున్నాయి.

## అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా నివాళ్లులర్పించిన జనగామ కాంగ్రెస్ ఇంచార్జి కొమ్మూరి ప్రతాప్ రెడ్డి జిల్లా అధ్యక్షురాలు లకవత్ ధన్వంతి

**సామాన్యుడి అస్త్రం జనగామ** నేడ అంబేద్కర్ వర్ధంతి సందర్భంగా జనగామ పట్టణ చౌరస్తాలోని భారత రాజ్యాంగ శిల్పి డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి జనగామ నియోజకవర్గ ఇంచార్జ్ శ్రీ కొమ్మూరి ప్రతాప్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షురాలు శ్రీమతి లకవత్ ధన్వంతి తో కలిసి పూలమాలలు సమర్పించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు రాజ్యాంగ పీఠికను చదువుతూ – దేశ నిర్మాణం, సామాజిక న్యాయం, సమానత్వం, స్వేచ్ఛ,





సోదరభావం వంటి అంబేద్కర్ శాశ్వత విలువలను కాపాడి ముందుకు తీసుకెళ్తామని ప్రతిజ్ఞ చేశారు. కొమ్మూరి ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ అంబేద్కర్ రచించిన రాజ్యాంగం దేశ ప్రజలకు మార్గదర్శకం. సామాజిక న్యాయం, సమాన అవకాశాలు, బలహీన వర్గాల సాధికారత ఇవే అంబేద్కర్ స్ఫూర్తి. తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం కూడా ఈ రాజ్యాంగ విలువలను ఆచరణలో పెట్టి ప్రతి వర్గానికీ సమాన అవకాశాలు, సంక్షేమం అందించడానికి కట్టుబడి ఉంది" అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, యూత్ కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్, మండలాధ్యక్షులు, కార్యకర్తలు మరియు స్థానిక ప్రజలు పాల్గొన్నారు

## పద్మాపురం గ్రామ అభివృద్ధికి నాంది డ్రైనేజీ నిర్మాణానికి ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం శంకుస్థాపన



**సామాన్యుడి అస్త్రం అల్లూరి :** అరకులోయ మండలం పద్మాపురం మేజర్ పంచాయితీ పరిధిలో గ్రామ అభివృద్ధి కార్యక్రమాలకు మరొక మెట్టు ఎక్కింది. పంచాయితీ 15వ ఆర్థిక సంఘం నిధులతో చేపట్టనున్న డ్రైనేజీ నిర్మాణ పనులకు శుక్రవారం శంకుస్థాపన ఘనంగా జరిగింది. సుమారు రూ. 3,50,000 వ్యయంతో నిర్మించనున్న 50 మీటర్ల డ్రైనేజీకి ఎమ్మెల్యే రేగం మత్స్యలింగం భూమిపూజ నిర్వహించి పనులకు శ్రీకారం చుట్టారు. సర్పంచ్ పెట్టేలీ సుస్మితా కార్యక్రమంలో తోడయ్యారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల అభివృద్ధి పట్ల ప్రభుత్వం కట్టుబడి ఉందని, ప్రతి ఇంటికి నాణ్యమైన మౌళిక వసతులు అందించడమే లక్ష్యమని పేర్కొన్నారు. డ్రైనేజీ వంటి కీలక మౌళిక వసతులు గ్రామాల ఆరోగ్యకర వాతావరణానికి ఎంతో అవసరమని, పనులు నాణ్యతతో పూర్తి కావడానికి అధికారులు పర్యవేక్షణ మరింత బలోపేతం చేయాలని సూచించారు. గ్రామ అభివృద్ధి పట్ల చురుకైన పాత్ర పోషిస్తున్న సర్పంచ్ సుస్మితాను ఎమ్మెల్యే అభినందించారు.కార్యక్రమంలో అరకులోయ మండలం జెడ్పీటీసీ శెట్టి రోషిణి, వైసీపీ యువజన విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు రేగం చాణిక్య, అరకులోయ వైసీపీ మండల పార్టీ అధ్యక్షుడు స్వాబి రామ్ మూర్తి, ఉమ్మడి విశాఖ జిల్లా వైసీపీ ఎస్టీ సెల్ అధ్యక్షుడు కమ్మిడి అశోక్, అరకులోయ మండలం వైస్ ఎంపీపీ కిల్లో రామన్న, వైసీపీ మండల కార్యదర్శి కొర్ర అర్జున్ పాల్గొన్నారు.అదేవిధంగా వైసీపీ నేతలు ఒల్లేసి రాజ్ కుమార్, జన్ని అర్జున్, కీల్లో జగన్, గరం పూర్ణ, కామేష్, పాంగి నగేష్, పెట్టెలీ శుక్ర, జన్ని మోహన్ తదితరులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. డ్రైనేజీ నిర్మాణంతో గ్రామంలో పర్యావరణ పరిశుభ్రత మెరుగుపడుతుందన్న ఆశాభావం స్థానికుల్లో నెలకొంది.

# భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయంలో ముఖ్య నాయకుల సమావేశం

**సామాన్యుడి అస్త్రం** జనగామభారతీయ జనతా పార్టీ జిల్లా కార్యాలయంలో ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించడం జరిగింది . ఈ సందర్భంగా బిజెపి జనగామ జిల్లా అధ్యక్షులు సౌడ రమేష్ మాట్లాడుతూ జనగామ జిల్లాలో అన్ని మండలాల్లో అన్ని గ్రామాల్లో బిజెపి బలపరిచిన సర్పంచ్ అభ్యర్థులను పోటీలో నిలపడం జరిగిందని గ్రామాల్లో బిజెపికి పెరుగుతున్న ఆదరణ చూసి ఓర్వలేని బీఆర్ఎస్ కాంగ్రెస్ నాయకులు భాజపా కార్యకర్తలపై నాయకులపై బెదిరింపులకు పాల్పడే ప్రయత్నాలు చేస్తున్నారని దీనిని భారతీయ జనతా పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని పదిమంది కాంగ్రెస్ బిఆర్ఎస్ నాయకులకు ఒక్క బిజెపి కార్యకర్త సమాధానం చెప్పగలడని ప్రజాస్వామ్యంలో బెదిరింపులకు స్థానం లేదని కాంగ్రెస్ ప్రభుత్వం ఇస్తామన్న మహిళలకు 2500 ఆడపిల్లలకు తులం బంగారం కాలేజీ వెళ్లికాలేజీ వెళ్లే అమ్మాయిలకు స్కూటీలు నాలుగువేల నిరుద్యోగ భృతి పెన్షన్ రైతులకు 15000 పెట్టుబడి సాయం కూలీలకు ఏడాదికి 12,000 సాయం హామీలు ఇంతవరకు నెరవేర్చలేదు. బిఆర్ఎస్ ప్రభుత్వం గల్లీల లేదు ఢిల్లీ లేదు దానికి వేసిన ఓటు మూసి నదిలో వేసినట్టే అని తెలిపారు. గ్రామాలను సమృద్ధి సాధించేందుకు ప్రధానమంత్రి



నరేంద్ర మోడీ ఐదు లక్షల ఉచిత వైద్యం పొదుపు సంఘాల మహిళలకు బ్యాంకు అనేక సంక్షేమ పథకాలు చేయడం జరిగింది అభివృద్ధి పరుస్తున్న బిజెపికి ఓటు వేసి గ్రామ అభివృద్ధికి తోడ్పడాలని కోరారు ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి తోకల ఉమరాని జిల్లా ఉపాధ్యక్షులు దేవరయీ ఎల్లయ్య బిజెపి జిల్లా ఎన్నికల అధికార ప్రతినిధి పెద్దోజు జగదీష్ బొక్క సునీల్ గౌనె అమరేందర్ నిమ్మాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## భీంపల్లి గ్రామంలో యువతకు శివ కృష్ణ యాదవ్ పిలుపు, డబ్బులకు కాదు, అభివృద్ధికి ఓటేయండి



**సామాన్యుడి అస్రం కమలాపూర్ :** భీంపల్లి గ్రామ యువకుడు పేరవేన శివ కృష్ణ యాదవ్ యువతకు, గ్రామ ప్రజలకు కీలక పిలుపునిచ్చారు. “ఊరికి నిజంగా ఉపయోగపడేవాళ్లనే గెలిపించండి. ఎన్నికల్లో డబ్బులు ఖర్చు చేయవద్దు. ప్రజల మనసు గెలవడమే నిజమైన విజయం” అని ఆయన పేర్కొన్నారు. యువత రాజకీయ కక్షలకు బలికాకూడదని సూచించారు. “నోరు మంచి అయితే ఊరు మంచిదవుతుంది. గొడవలు చేసే వారిని కాదు, ఎమ్మెల్యేలు, మంత్రులను కలిసి గ్రామ అభివృద్ధి పనులు చేయించగలిగే వారినే పంచాయతీ ఎన్నికల్లో గెలిపించుకోవాలి” అని అన్నారు.గ్రామ అభివృద్ధే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఓటు హక్కును వినియోగించుకోవాలని ఆయన విజ్ఞప్తి

# పేదల పెన్నిధి డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్

**- వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించిన టిడిపి డివిజన్ నాయకులు ధారెల సర్పంచ్ పాంగి పాండురంగ స్వామి: సామాన్యుడి అస్త్రం :** అల్లూరి అల్లూరి జిల్లా కేంద్రంలో జీసీసీ చైర్మన్ కిడారి శ్రావణ్ కుమార్ క్యాంపు కార్యాలయంలో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ వర్ధంతి ఘనంగా జరిగింది. అంబేద్కర్ ను ఘన నివాళి అర్పించారు . సందర్భంగా టిడిపి డివిజన్ నాయకులు పాండురంగ స్వామి మాట్లాడుతూ..... రాంజీ అంబేద్కర్ 1891 ఏప్రిల్ 14న గ్రామంలో జన్మించారని అసలు పేరు భీమ్రావు రంజీ బా వాడేకల్ అన్నారు..బరోడా మహారాజు ఇచ్చిన 25 రూపాయల డబ్బులతో డిగ్రీ పూర్తి చేశారని, ఆ తర్వాత తన విద్యాభ్యాసాన్ని కొనసాగిస్తూ ప్రపంచంలోనే గొప్పగా విజ్ఞాన మేదవిగా కీర్తి పొందిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 32 డిగ్రీలను పూర్తి చేశారని, భారత రాజ్యాంగ నిర్మాణానికి రూపకర్తగా ప్రపంచంలో ఖ్యాతి పొందారని అన్నారు. మన దేశంలోసైమన్ కమిషన్ భారతదేశంలో 1928లో పర్యటించినప్పుడు 1930,31,32 సంవత్సరల్లో సమావేశంలో జరిగిన అంబేద్కర్ తన వాదన వినిపిస్తూ దళితులకు ప్రత్యేక నియోజకవర్గలు ఇవ్వాలని పట్టుబట్టడం జరిగిందని, ఆ మహ నీయుని వల్లనే చట్టసభల్లో నేడు దళితులకు అవకాశం కలిగిందని, ఈ విషయాన్ని నేటి దళిత నాయకులు మరిచిపోరాధాని, నాయకులందరూ కూడా గుర్తుంచుకోవాలని ఆయన తెలియజేశారు. భవిష్యత్తులో పనికొచ్చే ఎన్నో విషయాలను తన సహజ సిద్ధమైన శైలిలో సమాజానికి పొందుపరిచారని, అటువంటి అంబేద్కర్ 6 -12- 1956న ఈ లోకాన్ని విడిచి వెళ్లిపోయారని, ఆయనను దహనం చేసిన ప్రాంతాన్ని చైతన్య భూమిగా పిలుస్తారని ఆయన చెప్పారు. భారతదేశంలో స్వాతంత్రానికి ముందు బడుగు బలహీన వర్గాల వారు ఎంత దోపిడీకి గురయ్యారనీ, అవన్నీ గ్రహించిన అంబేద్కర్ భారత రాజ్యాంగం రాయడానికి



పునుకున్నారనీ, నేటి యువత తప్పనిసరిగా రాజ్యాంగాన్ని చదవాలని అందులో మన హక్కుల - చట్టాలా కోసం పూర్తిగా తెలుసుకోవాల్సిన అవసరం ఉందని, నేటితరం యువత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాల సాధనకు కృషి చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందనీ పాండురంగ స్వామి అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కు ఘన నివాళులర్పిస్తూ యువతకు పిలుపునిచ్చారుఈ కార్యక్రమంలో దేశం నాయకులు కర్జా అచిబాబు, మెడికల్ ఉద్యోగుల సంఘం నాయకులు శెట్టి నాగరాజు యువ పాల్గొనడం జరిగింది.

# ఆక్వారంగంకు దెబ్బమీద దెబ్బ

అమలాపురం

ఆక్వారంగంకు దెబ్బమీద దెబ్బ తగులుతోంది. డాలర్ల పంటగా పేరు గడించిన ఆక్వా పరిశ్రమ వరుస ఇబ్బందులతో సతమతమవుతోంది. దేశంలో రాష్ట్రానికి అత్యధిక విదేశీ మారక ద్రవ్యాన్ని తెచ్చిపెడుతోన్న ఆక్వా పరిశ్రమ మొత్తం మీద నష్టాల ఊబిలోకి వెళ్తోంది. మొన్నటి వరకు అమెరికా అధ్యక్షుడు ట్రంప్ బాదిన టారీఫ్ బాదుడుకు కుదేలైన ఏపీలోని ఆక్వా రంగం. ఎక్స్ ఫోర్టర్ల సిండికేట్‌కు మరింత నష్టపోయి లబోదిబో మంటోంది. ఇప్పుడు అనుకూలించని వాతావరణం మరో రకంగా దెబ్బతీసింది. నాణ్యత లేని సీడ్‌ను అంటగట్టిన హేచరీల నిర్వాకానికి ఆక్వా రైతులు మరింత నష్టాల ఊబిలోకి వెళ్లిపోయే పరిస్థితి దాపురించింది. నాణ్యత లేని సీడ్ కారణంగా రోజులు గడుస్తున్నా రొయ్యల ఎదుగుదల్లో ఎటువంటి మార్పు లేకపోగా పెట్టుబడి మాత్రం నీళ్లలో పోసినట్టుంది. నాసీరకం సీడ్‌ను చెరువుల్లో వేయడం ద్వారా పెట్టిన పెట్టుబడితోపాటు పంటకాల వ్యవధి నష్టపోతుండగా ఈ వైరస్ మూలాలు తొలగించుకునేందుకు డిస్ ఇన్ఫెక్షన్ ఖర్చుకు మరో రూ.30వేలు అదనంగా ఖర్చు చేయాల్సి వస్తోందని రైతులు వాపోతున్నారు..

అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని ఆక్వా రైతులకు ఇప్పుడు పిడుగులాంటి నిజం తెలిసి లబోదిబో మంటున్నారు. ఎన్నో ఆశలతో చెరువుల్లో సీడ్ వేసిన రైతులకు 40 రోజుల నుంచి 60 రోజుల కాల వ్యవధి దాటుతున్నా 200 కౌంట్‌ను దాటి రావడం లేదు. చెరువుల్లో రోజూ వారీ మేత చల్లడం, ఏరియేటర్ల నిర్వహణ, ఇతర మందులు వేయడం అన్నీ సజావుగా జరుగుతున్నా ఎదగని రొయ్యలను చూసిన రైతులు కంగారుపడుతున్నారు. ఏమయ్యిందా అన్న అనుమానంతో సర్టిఫైడ్ ల్యాబ్‌లో టెస్ట్‌లు చేయించారు. దీంతో అసలు రంగు బయట పడింది. పరీక్షకు పంపిన రొయ్యల్లో ఈహెచ్‌పీ తెగులు ఉన్నట్లు వెల్లడైంది. అంబేద్కర్ కోనసీమ జిల్లా కాట్రేనికోన మండలం చెయ్యేరులో చాలా మంది రైతులు బాపట్లకు చెందిన హేచరీ నుంచి సీడ్‌ను కొనుగోలు చేశారు. చెయ్యేరుకు చెందిన నాగు అనే రైతు ఈ హేచరీ నుంచి ఈ ఏడాది అక్టోబర్ 8, 9 తేదీల్లో 57.81లక్షల సీడ్‌ను కొనుగోలు చేశాడు. చెరువుల్లో వేసిన రొయ్యపిల్ల ఎటువంటి ఎదుగుదల కనిపించకపోయేసరికి అనుమానంతో నవంబర్ 6న శ్రీ కోనసీమ పీసీఆర్ ఆక్వా ల్యాబ్‌లో టెస్ట్‌లు చేయించారు. రిజల్ట్‌లో ఈహెచ్‌పీ పాజిటీవ్ రాగా హేచరీ సీడ్ నాణ్యత లేనిదని తేలిందని రైతులు వాపోయారు. వారు సరఫరా చేసిన సీడ్‌లో నాణ్యత లేదని, ఈహెచ్‌పీ పాజిటీవ్ ఉన్న సీడ్ అని తెలిసినా కూడా సదరు హేచరీ ఉద్దేశ్యపూర్వకంగానే రైతులను మోసం చేసిందని రైతులు ఆరోపిస్తున్నారు. ఖచ్చితంగా తెగులు సోకిన సీడ్‌ను సదరు హేచరీ అంటగట్టడం వల్లనే తామంతా తీవ్రంగా నష్టపోయామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.. నాణ్యత లేని సీడ్‌ను రైతులకు అంటగట్టి చేతులు దులుపుకున్నబాపట్ల హేచరీపై నవంబర్ 22న కోనసీమ జిల్లా ఫిషరీష్ జేడీకు చెయ్యేరు రైతులు ఫిర్యాదు చేశారు. నాణ్యత కలిగిన సీడ్ అనిచెప్పి వ్యాధి ఉన్నది అంటగట్టిందని, నమ్మిన రైతులను మోసం చేయడమే కాకుండా రైతుల నష్టాలకు కారణం అయ్యిందని దీనిపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని రైతులు డిమాండ్ చేశారు. అంతే కాకుండా నష్టపోయిన రైతులకు పూర్తి పెట్టుబడి పరిహారం ఇప్పించాలని డిమాండ్ చేస్తున్నారు. ఇదిలా ఉంటే ఎటువంటి చర్యలు తీసుకోకపోవడంతో స్టేట్ ఫిషరీస్ కో ఛైర్మన్ ఆనం వెంకటరమణారెడ్డికి చెయ్యేరు దాసులమ్మ ఆక్వారైతు అసోసియేషన్ ఫిర్యాదు చేసింది.. ఈహెచ్‌పీ వ్యాధి సీడ్‌తో నష్టపోయామని చెయ్యేరు దాసులమ్మ ఆక్వారైతు అసోసియేషన్ రైతుల ఫిర్యాదుతో బుధవారం ఎన్ఎస్‌పీఏఏడీ, సిఫ్ట్ బృందాలు తనిఖీలు చేశాయి. చెయ్యేరు ప్రాంతంలో సుమారు 300 ఎకరాల విస్తీర్ణంలో ఈహెచ్‌పీ వ్యాధి ఉన్నట్లు ప్రాథమికంగా నిర్ధారించింది. చెయ్యేరులోని 8 అనుమానిత చెరువుల్లోనుంచి శాంపిల్స్‌ను సేకరించి ల్యాబ్‌కు పంపించారు. దాదాపు అన్ని చెరువులు 40 నుంచి 60 రోజుల కల్చర్ దశలో ఉండగా 90 నుంచి 100 కౌంట్ ఉండాల్సి ఉండగా ఎదుగుదల లేక 180 నుంచి 200 కౌంట్ కనిపించింది. మొత్తం మీద నాణ్యత లేని సీడ్ వల్లనే రైతులు ఈ నష్టాలను చవిచూడాల్సి వచ్చిందని అధికారులు ప్రాథమికంగా నిర్ధారించారు.ఆక్వాకల్చర్‌లో (ముఖ్యంగా రొయ్య సాగులో) చాలా భయం కలిగించే వైరస్ ఈహెచ్‌పీ. ఇది ఒక మైక్రోస్పోరిడియన్ పరాన్నజీవి. ఇది వైరస్ కాదు కానీ చాలా మంది రైతులు దీన్ని “ఇఊఖ వైరస్” అనే అంటారు. ఈహెచ్‌పీ వల్ల రొయ్యల హెపటోపాంక్రియాస్ ని దెబ్బతీస్తుంది. జీర్ణక్రియ తగ్గిపోతుంది, ఆహారం సరిగ్గా జీర్ణం కాదు, పెరుగుదల చాలా నెమ్మదిగా ఉంటుంది. రొయ్యలు చిన్నగానే ఉండిపోతాయి, 60-80 రోజాలకే 10-15 గ్రాములు కూడా రాకపోవచ్చు. మరణం ఎక్కువగా ఉండదు కానీ ఉత్పత్తి భారీగా పడిపోతుంది. 30 శాతం నుంచి 70 శాతం వరకు నష్టం వాటిల్లుతుంది. రొయ్యలు పెరగడం ఆగిపోవడం, పొట్ట ఖాళీగా ఉండటం, గట్ కనిపించకపోవడం, రొయ్యల సైజు ఒకేలా లేకపోవడం, మెత్తని షెల్, శరీరం లేత రంగు, వైట్ ఫీకల్స్ కొన్నిసార్లు కలిసి వస్తుందని నిపుణులు చెబుతున్నారు. ఈహెచ్‌పీ వ్యాధితో ఉన్న నాసీరకం సీడ్‌ను రైతులకు అంటగడుతున్న హేచరీ మోసాలపై ఏపీ ప్రభుత్వం వెంటనే చర్యలు తీసుకోవాలని ఆక్వా రైతులు విజ్ఞప్తి చేస్తున్నారు. ఈహెచ్‌పీ వ్యాధి ఉన్న సీడ్‌ను బాపట్లకు చెందిన హేచరీ అంటగట్టి మోసం చేసింది. దీనిపై ఇప్పటికే పిర్యాదు చేసినా అధికారులు ఆ హేచరీపై ఎటువంటి చర్యలు తీసుకోలేదని రైతులు చెబుతున్నారు. ఈ హేచరీలో సీడ్ కొనుగోలు చేసిన రైతులు తీవ్రంగా నష్టపోయారు.

## పిల్లల భవిష్యత్తు కోసం ఆత్మీయ సమావేశం



**గూడా పంచాయతీలో సందడి విలువల విద్య అవసరం:** మెగా పేరెంట్స్ మీటింగ్‌లో నాయకుల సందేశం సామాన్యుడి అస్త్రం అల్లూరి:అల్లూరి సీతారామరాజు జిల్లా, హుకుంపేట మండలంలోని గూడా పంచాయతీ పరిధిలోని గూడ, గొచ్చురి, కోడలి గ్రామాల ప్రభుత్వ పాఠశాలల్లో ఈరోజు మెగా పేరెంట్స్‌టీచర్స్ మీట్ 3.0 కార్యక్రమం ఉత్సాహభరితంగా జరిగింది. ఈ కార్యక్రమానికి గూడా గ్రామ పంచాయతీ సర్పంచ్ కంబిడి సరోజ కుమారి తో పాటు అరకు మార్కెట్ యార్డ్ వైస్ చైర్మన్ కంబిడి జ్ఞాన ప్రకాష్ ప్రధాన అతిథులుగా హాజరయ్యారు.కార్యక్రమంలో వారు మాట్లాడుతూ విద్యార్థులు శ్రద్ధగా చదివి తమ లక్ష్యాలను చేరుకోవాలని సూచించారు. మంచి విలువలు ఆచరించడం, క్రమశిక్షణ పాటించడం, ఉపాధ్యాయులుతల్లిదండ్రుల మాట వినడం ద్వారా ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని పిల్లలకు స్పష్టంగా చెప్పారు. పెద్దల పట్ల గౌరవభావం, సమాజ పట్ల బాధ్యతతో ఎదగడం ప్రతి విద్యార్థి కర్తవ్యమని పేర్కొన్నారు.పాఠశాలల అభివృద్ధి, విద్యార్థుల ప్రగతి, తల్లిదండ్రుల భాగస్వామ్యం అవసరంపై ఉపాధ్యాయులు కూడా వెలుగుచేసారు. పిల్లల భవిష్యత్తు కోసం అందరూ కలిసికట్టుగా పని చేయాల్సిన అవసరం ఉందని కార్యక్రమం సందేశమిచ్చింది.

## గ్రామీణ యువతకు స్వయం ఉపాధి దిశగా



ఎస్‌బిఐఆర్ఎస్ఇటిఐ నుంచి సీసీటీవీ రిపేర్ మరియు ఇన్‌స్టలేషన్ ఉచిత ప్రత్యేక శిక్షణలిలి ఉచిత వసతి, భోజనం, ధ్రువపత్రం, టూల్‌కిట్లతో పూర్తి సదుపాయాల ప్యాకేజ్ డైరెక్టర్ సిహెచ్. రాజేశ్వరరావు సామాన్యుడి అస్త్రం అనకాపల్లి:గ్రామీణ యువతలో సాంకేతిక నైపుణ్యాలను పెంపొందించి, ఉపాధికి కొత్త మార్గాలను సృష్టించేందుకు భారతీయ స్టేట్ బ్యాంక్ గ్రామీణ స్వయం ఉపాధి శిక్షణా సంస్థ (ఎస్బిఐ,-ఆర్ఎస్ఇటిఐ.) మరో అద్భుత అవకాశాన్ని అందుబాటులోకి తెచ్చింది. ఆధునిక భద్రతా అవసరాల్లో కీలకమవుతున్న సీసీటీవీ రిపేర్ & ఇన్‌స్టలేషన్ పై 13 రోజులపాటు ఉచిత శిక్షణా శిబిరం నిర్వహిస్తున్నట్లు సంస్థ డైరెక్టర్ సిహెచ్. రాజేశ్వరరావు వెల్లడించారు.ఈ శిక్షణ డిసెంబర్ 19 నుండి 31, 2025 వరకు జరుగనుంది.ప్రత్యేక ఆకర్షణలు పూర్తిగా ఉచితంఈ శిక్షణకు ఎంపికైన అభ్యర్థులకు సంస్థ అందించనున్న సదుపాయాలు:ఉచిత వసతిఉచిత భోజనంశిక్షణ పూర్తయిన వెంటనే ధ్రువపత్రంతక్షణ ఉపాధికి ఉపయోగపడే టూల్ కిట్స్‌సాంకేతికత ఆధారిత భద్రతా రంగంలో విస్తరిస్తున్న అవకాశాలను దృష్టిలో ఉంచుకుని, ఈ కోర్సు యువతకు ఉద్యోగాలు మాత్రమే కాకుండా స్వయం ఉపాధి అవకాశాలనూ తెరవగలదని ఆ సంస్థ డైరెక్టర్ సిహెచ్,రాజేశ్వరరావు ఒక ప్రకటనలో తెలిపారు.అర్హతలు ఎవరు దరఖాస్తు చేసుకోవచ్చు?ఈ శిక్షణలో చేరేందుకు క్రింది ప్రాంతాలకు చెందిన పురుష అభ్యర్థులు అర్హులు:అల్లూరి సీతారామరాజు జిల్లాఅనకాపల్లి జిల్లావిశాఖపట్నం గ్రామీణ ప్రాంతంతప్పనిసరి పత్రాలు:ఆధార్ కార్డుతెలుపు రేషన్ కార్డుసంప్రదించవలసిన నంబర్‌శిక్షణలో చేరదలచిన ఆసక్తిగల గ్రామీణ యువత 80083 33509 నంబర్‌కు సంప్రదించాల్సిందిగా సంస్థ సూచించింది.స్వయం ఉపాధికి మార్గదర్శకమైన శిక్షణసాంకేతిక జ్ఞానానికి పెరుగుతున్న డిమాండ్‌ను దృష్టిలో పెట్టుకుని, గ్రామీణ నిరుద్యోగ యువతకు ఉద్యోగాన్వేషణలో కొత్త అవకాశాలను అందించే ప్రాయోగిక శిక్షణా కార్యక్రమం ఇదని ఎస్‌బిఐఆర్ఎస్ఇటిఐ ఆశాభావం వ్యక్తం చేసింది.సీసీటీవీ ఇన్‌స్టలేషన్, రిపేర్ రంగం గత కొంతకాలంగా వేగంగా ఎదుగుతున్న నేపథ్యంలో, ఈ శిక్షణ యువత కెరీర్‌కు బలమైన పునాది వేస్తుందని సంస్థ పేర్కొంది.

## కమలాపూర్ మండల కేంద్రంలో, ఎన్నికల ప్రచారాలు, జోరు




బిజెపి సర్పంచ్ అభ్యర్థులకు అండగా మాజీ మంత్రి మల్కాజ్గిరి ఎంపీ ఈటెల రాజేందర్ నేను మీ ఇంటి బిడ్డనే,, కొత్త చుట్టాన్ని కాదు పాత చుట్టన్నే లిసామాన్యుడి అస్రం కమలాపూర్ : కమలాపూర్ మండల కేంద్రంలో బీజేపీ సర్పంచ్ అభ్యర్థులకు మద్దతుగా హుజురాబాద్ నియోజకవర్గ నాయకులు ఈటల రాజేందర్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ,“నేను నిలబెట్టిన ప్రతి అభ్యర్థిని తప్పనిసరిగా గెలిపించాలి. గ్రామాల అభివృద్ధి మొత్తం నేను చూసుకుంటాను. మీరు నన్ను మీ ఇంటి బిడ్డగా భావించాలి. మాట ఇస్తే తప్పే వ్యక్తిని కాను” అని స్పష్టం చేశారు.భీంపల్లి గ్రామ మహిళలు ఈటలకు మంగళహారతితో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఈటల మాట్లాడుతూ, భీంపల్లి, గ్రామ సర్పంచ్ అభ్యర్థి తోట శంకరయ్యకు పూర్తి మద్దతు ప్రకటించారు.“గ్రామ ప్రజలకు ఎప్పుడూ నీడగా, అండగా ఉంటాను. , గ్రామాల, అభివృద్ధి, మరియు ఉద్యోగుల జీతాలు, వచ్చేది ప్రజలు పన్నులు కడుతనే,,, సరైన వ్యక్తిని ఎన్నుకోవాలి. హుజురాబాద్ నియోజకవర్గంలో ఎంతో మందికి ఉద్యోగాలు కల్పించిన వ్యక్తిని, అభివృద్ధికి కృషి చేసిన వాడిని, తోట శంకరయ్యను భారీ మెజారిటీతో గెలిపించండి” అని పిలుపునిచ్చారు.గ్రామాల అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని ఈటల హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## ఉభయ గోదావరి జిల్లాల్లో రెచ్చిపోతున్న రేషన్ మాఫియా

ఏలూరు

వైసీపీ ప్రభుత్వంలో పీడీఎస్ బియ్యం అక్రమ రవాణాపై అనేక ఆరోపణలు వెల్లువెత్తాయి.. ఉభయ గోదావరి జిల్లాల నుంచి సేకరించిన రేషన్ బియ్యాన్ని ప్రోసెసింగ్ చేసి ఆపై కాకినాడ పోర్టు ద్వారా విదేశాలకు తరలిస్తున్నారన్న ఆరోపణలు వచ్చాయి. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, సివిల్ సప్లై మినిస్టర్ నాదెండ్ల మనోహర్ కాకినాడ పోర్టులో తనిఖీలు చేపట్టి టన్నుల కొద్దీ పీడీఎస్ బియ్యాన్ని సీజ్ కూడా చేయించారు. చాలా చోట్ల చెక్ పోస్టులు ఏర్పాటు చేయించారు. కానీ రేషన్ బియ్యం ఎక్కడో అక్కడ అధికారుల దాడుల్లో చిక్కుతూనే ఉంది. ఊళ్లు దాటి చేరాల్సిన చోటకి యథేచ్ఛగా తరలిపోతోంది. ఇటీవల కాలంలో ప్రజల నుంచి వచ్చిన సమాచారంతో పలు చోట్ల టన్నుల కొద్దీ పీడీఎస్ బియ్యం దొరికింది.



# కిడ్నీ ప్రాబ్లమ్స్ ఉంటే కనిపించే లక్షణాలు

కిడ్నీల సమస్యలు అనేవి మనకి అనేక రూపంలో కనిపిస్తాయి. మూత్రంలో, మూత్ర రంగులో, మూత్ర విసర్జన శరీరంలోని ఇతర భాగాల్లోనూ కిడ్నీలు దెబ్బతిన్న లక్షణాలు కనిపిస్తాయి. వీటిని మనం కొన్నిసార్లు నిర్లక్ష్యం చేస్తుంటాం. కానీ, వీటిని పూర్తిగా పట్టించుకోకపోతే అవి తీవ్రంగా మారి కిడ్నీలు ఫెయిల్ అయ్యే ప్రమాదాన్ని కలిగిస్తుంది. మీకు గనుక హైబీపి, షుగర్ వంటి సమస్యలు ఉంటే కిడ్నీ ప్రాబ్లమ్స్ మరింత సీరియస్‌గా మారతాయి. కిడ్నీల సమస్యలు సాధారణంగా మొదటగా కనిపించవు. కొన్నిసార్లు లాస్ట్ స్టేజ్ వరకూ కూడా కనిపించవు. కొన్ని లక్షణాలు కనిపించినప్పటికీ వాటిని మనం మాములూ సమస్యలే అని వదిలేస్తాం. అలాంటప్పుడు అవి తీవ్రంగా మారతాయి. కిడ్నీల పనితీరు తగ్గడం వల్ల రక్తంలో ట్యాక్సిన్స్, మలినాలు పేరుకుపోతాయి. దీంతో ఊరికే అలసిపోవడం, బలహీనంగా మారిపోతుంటాం. ఏ పనిపై కూడా దృష్టి కేంద్రీకరించం. రక్తం తక్కువగా ఉంటుంది. దీంతో ఊరికే అలసిపోతారు. ఇది చాలా సాధారణ లక్షణం. మూత్రపిండాల పనితీరు తగ్గి ట్యాక్సిన్స్ పేరుకుపోవడం వల్ల ఇలా జరుగుతుంది. కిడ్నీలు సరిగ్గా ఫిల్టర్ చేయనప్పుడు ట్యాక్సిన్స్ అన్నీ బాడీలోనే ఉంటాయి. రక్తంలోనే అలా ఉండిపోయి నిద్రపోవడం కూడా కష్టంగా మారుతుంది. అతేకాకుండా, డయాబెటిస్, కిడ్నీసమస్యల మధ్య కూడా సంంధం ఉంటుంది. కిడ్నీ సమస్యలు ఉన్నవారికి నిద్ర సరిగ్గా పట్టకపోవడం, స్లీప్ ఆప్నియా వంటి సమస్యలు కూడా ఉంటాయి. హెల్దీ మూత్రపిండాలు ఎన్నో పనులని చేస్తాయి. అవి బాడీ నుండి వ్యర్థాలను, అదనపు ద్రవాన్ని తొలగిస్తాయి. ఎర్రరక్తకణాలని తయారుచేయడంలో సాయపడతాయి. ఎముకల్ని బలంగా ఉంచుతాయి. మీ రక్తంలో సరైన మొత్తంలో ఖనిజాలని నిర్వహించడానికి పనిచేస్తాయి. దీంతో స్కిన్ డ్రైగా మారి దురద పెడుతుంది. కిడ్నీ సమస్యతో పాటు ఖనిజ, ఎముకల సమస్యలు కూడా వస్తాయి. రక్తంలో ఖనిజాలు, పోషకాల బ్యాలెన్స్ లేనప్పుడు ఇలాంటి సమస్యలు వస్తాయి. కిడ్నీ సమస్యలు ఉన్నప్పుడు మూత్ర సమస్యలు వస్తాయి. ఎక్కువగా మూత్ర విసర్జన చేయడం, మూత్రపిండాల ఫిల్టర్స్ దెబ్బతింటే ఇలా జరుగుతుంది. కొన్నిసార్లు యూరిన్ ఇన్ఫెక్షన్, ఎన్‌లార్జ్ ప్రోస్టేట్ కారణంగా కూడా జరగొచ్చు. అదే విధంగా. మూత్రంలో రక్తం కనబడుతుంది. కిడ్నీలు ఫెయిల్ అయినప్పుడు రక్తకణాలు మూత్రంలోకి లీక్ అవుతాయి. దీంతో మూత్రంలో రక్తం కణితులు, మూత్రపిండాల్లో రాళ్ళు, ఇన్ఫెక్షన్స్ సూచిస్తుంది. అంతేకాకుండా మూత్రంలో ఎక్కువ నురగ వస్తుంది. మూత్రంలో ప్రోటీన్ రావడం వల్ల ఇలా జరుగుతుంది. మూత్రంలో ప్రోటీన్ పెరిగితే మూత్రపిండాల ఫిల్టర్స్ దెబ్బతిన్నాయని అర్థం. దీని వల్ల ప్రోటీన్ మూత్రంలోకి లీక్ అయి శరీరంలో ప్రోటీన్‌ని నిలుపుకోకుండా పెద్దం మొత్తంలో ప్రోటీన్‌ని లీక్ చేయడం వల్ల కళ్ళ చుట్టూ వాపు ఉంటుంది. మూత్రపిండాల పనితీరు తగ్గితే సోడియం నిల్చిపోతుంది. దీంతో మీ పాదాలు, చీలమండలలో వాపు వస్తుంది. కొన్నిసార్లు గుండెజబ్బులు, లివర్ ప్రాబ్లమ్స్ కాళ్ళ సిర సమస్యలు ఉన్నా ఇవే లక్షణాలు ఉంటాయి. దీంతోపాలు కిడ్నీ పనితీరు తగ్గడం వల్ల ఎలక్ట్రోలైట్స్ ఇన్‌బ్యాలెన్స్ అవుతాయి. దీంతో కండరాల నొప్పులు ఉంటాయి.

## పాత ప్లాస్టిక్ బాటిళ్ళతో నీళ్ళు తాగుతున్నారా?



ప్లాస్టిక్ బాటిళ్ల నుండి నీరు త్రాగే అలవాటు చాలా సరళంగా అనిపించవచ్చు. కానీ దాని వెనుక దాగి ఉన్న ప్రభావం చాలా ముఖ్యమైనది. రోజువారీ జీవితంలోని హడావిడిలో, మనం తరచుగా ప్రయాణంలో ప్లాస్టిక్ ప్యాక్ చేసిన నీటి సీసాలను కొంటాము. పాత ప్లాస్టిక్ సీసాలను కడిగి మళ్ళీ మళ్ళీ వాడతాము. ఇలా చేస్తే, ఆపాల్సిన సమయం ఆసన్నమైంది. ప్లాస్టిక్ బాటిళ్ల నుండి నీరు త్రాగే అలవాటు చాలా సరళంగా అనిపించవచ్చు. కానీ దాని వెనుక దాగి ఉన్న ప్రభావం చాలా ముఖ్యమైనది. రోజువారీ జీవితంలోని హడావిడిలో, మనం తరచుగా ప్రయాణంలో ప్లాస్టిక్ ప్యాక్ చేసిన నీటి సీసాలను కొంటాము. పాత ప్లాస్టిక్ సీసాలను కడిగి మళ్ళీ మళ్ళీ వాడతాము. మీరు కూడా ఇలా చేస్తే, ఆపాల్సిన సమయం ఆసన్నమైంది. ఈ సీసాలు హాని చేయనివిగా అనిపించవచ్చు, కానీ వాటిలో దాగి ఉన్న ప్రమాదం మన ఆరోగ్యాన్ని, పర్యావరణాన్ని దెబ్బతీస్తోంది. ఏకంగా ప్రాణాలకే ముప్పు అంటున్నారు నిపుణులు. అత్యంత ఆందోళనకరమైన విషయం ఏమిటంటే, ఈ సీసాలు మన తాగునీటిలోకి మైక్రోప్లాస్టిక్‌లను విడుదల చేస్తాయి. మైక్రోప్లాస్టిక్‌లు చాలా చిన్న ప్లాస్టిక్ కణాలు, ఇవి 5 మిమీ కంటే తక్కువ వ్యాసం కలిగి ఉంటాయి. అవి మన నీటి వనరులలోకి వివిధ మార్గాల ద్వారా ప్రవేశిస్తాయి: పాత ప్లాస్టిక్ విచ్ఛిన్నం కావడం, దుస్తుల నుండి మైక్రోఫైబర్‌లు తొలగిపోవడం, సీసాలు అరిగిపోవడం. నేడు, మహాసముద్రాలు మాత్రమే కాదు, నదులు, సరస్సులు, గాలి కూడా మైక్రోప్లాస్టిక్‌లతో నిండిపోయాయి. ఇవి మన శరీరానికి అత్యంత ప్రమాదకరమని నిపుణులు హెచ్చరిస్తున్నారు. మనం ప్లాస్టిక్ బాటిళ్ల నుండి నీరు త్రాగినప్పుడు, అనుకోకుండా ఈ చిన్న కణాలను మనం మింగేస్తాము. అనేక అంతర్జాతీయ అధ్యయనాలు బాటిల్ వాటర్‌లో మైక్రోప్లాస్టిక్‌లను కనుగొన్నాయి. వాటి ఆరోగ్య ప్రభావాల గురించి తీవ్రమైన ఆందోళనలు వ్యక్తమవుత్తుతున్నాయి. ప్లాస్టిక్‌లలోని కొన్ని రసాయనాలు శరీరంలోకి ప్రవేశించి హార్మోన్ల అసమతుల్యత, ఊబకాయం, ఇన్సులిన్ నిరోధకత, సంతానోత్పత్తి ప్రభావాలు, కొన్ని సందర్భాల్లో క్యాన్సర్ వంటి హానిని కలిగిస్తాయి. ఈ కణాల దీర్ఘకాలిక ప్రభావాలపై పరిశోధనలు కొనసాగుతున్నప్పటికీ, మైక్రోప్లాస్టిక్‌లు వాపు, ఆక్సీకరణ ఒత్తిడి, శరీరంలోకి హానికరమైన రసాయనాల బదిలీకి కారణమవుతాయని ప్రస్తుత ఆధారాలు సూచిస్తున్నాయి. ఈ సమస్యపై నేషనల్ ఇన్‌స్టిట్యూట్స్ ఆఫ్ హెల్త్ ఒక నివేదికను విడుదల చేసింది. దీన్ని నివారించడానికి మీరు ఏమి చేయగలరో తెలుసుకుందాం. ముందుగా, ప్లాస్టిక్ బాటిళ్లను వదిలేసి, స్టీల్, గాజు లేదా బిపిఎ లేని బాటిళ్లను ఉపయోగించండి. రెండవది, నీటిలో కాలుష్య కారకాలను, ముఖ్యంగా మైక్రోప్లాస్టిక్‌లను తగ్గించగల నీటి వడపోత వ్యవస్థను ఉపయోగించండి. ప్రతి ఫిల్టర్ పరిపూర్ణంగా ఉండదు, కానీ మెరుగైన సాంకేతికత కలిగిన ఫిల్టర్లు మైక్రోప్లాస్టిక్‌ల పరిమాణాన్ని గణనీయంగా తగ్గిస్తాయి. ప్లాస్టిక్ బాటిళ్ల వల్ల కలిగే పర్యావరణ నష్టం కూడా తక్కువ ప్రమాదకరమైనదేం కాదు. ఉపయోగం తర్వాత విస్మరించిన ప్రతి బాటిల్ సముద్ర జీవులకు, నదులకు, మొత్తం పర్యావరణ వ్యవస్థకు హాని కలిగిస్తుంది. ప్లాస్టిక్ వ్యర్థాల సమస్యను మరింత తీవ్రతరం చేస్తుంది.

## గర్భస్రావి శిశువు ఆరోగ్యానికి అద్దం పట్టే ముఖ్య పరీక్ష

గర్భధారణ కాలంలో తల్లి మరియు బిడ్డ ఆరోగ్యాన్ని కాపాడటానికి ఆధునిక వైద్య సాంకేతికతలు అనేక మార్గాలను అందిస్తున్నాయి. వాటిలో ఒకటి ముఖ్యమైనది టిఫా స్కాన్, దీని పూర్తి రూపం టార్గెటెడ్ ఇమేజింగ్ ఫర్ ఫ్యూటల్ అనోమలీస్. ఈ పరీక్ష అల్ట్రాసౌండ్ ఆధారితమైనది, గర్భంలోని శిశువులో ఏవైనా అసాధారణతలను ముందుగానే గుర్తించడానికి రూపొందించబడింది. సాధారణ అల్ట్రాసౌండ్‌లతో పోల్చితే, టిఫా మరింత వివరణాత్మకంగా పనిచేస్తుంది మరియు డాక్టర్లకు సమగ్ర చిత్రాన్ని అందిస్తుంది. ఇది గర్భధారణ రెండవ ట్రైమెస్టర్‌లో, సాధారణంగా 18వ వారం నుంచి 22వ వారం మధ్య చేయించుకోవాలని నిపుణులు సూచిస్తున్నారు. ఈ స్కాన్ ద్వారా గుర్తించబడే సమస్యలు త్వరగా చికిత్సించబడితే, తల్లీబిడ్డల భవిష్యత్తును మెరుగుపరచవచ్చు. టిఫా స్కాన్‌ను మాత్రమే నిపుణులైన రేడియాలజిస్టులు లేదా ఫ్యూటల్ మెడిసిన్ నిపుణులు చేయాలని వైద్యులు హైలైట్ చేస్తున్నారు. ఈ పరీక్షలో అధునాతన అల్ట్రాసౌండ్ మెషీన్‌లను ఉపయోగించి, శిశువు శరీరంలోని ప్రతి భాగాన్ని డీటెయిల్‌గా పరిశీలిస్తారు. ప్రక్రియ సాధారణంగా 30 నుంచి 45 నిమిషాలు పడుతుంది మరియు ఇది నొప్పిలే, సురక్షితమైనది. తల్లికి ఎలాంటి రిస్క్ లేదు, ఎందుకంటే ఇది రేడియేషన్ లేని పద్ధతి. ఈ స్కాన్ చేసే సమయంలో తల్లి గర్భం గురించి వివరాలు, మునుపటి మెడికల్ హిస్టరీని కూడా పరిగణనలోకి తీసుకుంటారు. ఇలా చేయడం వల్ల పరీక్ష ఫలితాలు మరింత ఖచ్చితమవుతాయి మరియు అవసరమైతే అదనపు టెస్టులు సూచించబడతాయి. ఈ స్కాన్ ద్వారా శిశువు తల నుంచి కాళ్ల వరకు అన్ని అవయవాలను – మెదడు, గుండె, కాలేయం, కిడ్నీలు, ఎముకలు మరియు ఇతర అంగాలను – పూర్తిగా స్కాన్ చేస్తారు. అలాగే, ప్లాసెంటా స్థానం, అమ్నియాటిక్ ద్రవం (ఉమ్మనీరు) మొత్తం మరియు గుణాలు, శిశువు పొదవలు మరియు గర్భాశయం స్థితిని కూడా పరిశీలిస్తారు. ఏవైనా అసాధారణతలు ఉంటే, అవి ముందుగానే గుర్తించి చికిత్సా ప్రణాళికను రూపొందించవచ్చు.



ఉదాహరణకు, శిశువులో గుండె సమస్యలు లేదా ఎముకల అభివృద్ధి లోపాలు ఉంటే, డాక్టర్లు సరైన సలహాలు ఇస్తారు. ఈ వివరణాత్మక చిత్రణ తల్లికి మానసిక శాంతిని కల్పిస్తుంది మరియు భవిష్యత్ ప్రణాళికలకు సహాయపడుతుంది. టిఫా స్కాన్ ఫలితాలు తల్లీబిడ్డల ఆరోగ్యాన్ని బట్టి ప్రసవ పద్ధతిని నిర్ణయించడంలో కీలక పాత్ర పోషిస్తాయి. ఉదాహరణకు, ప్లాసెంటా స్థానం అసాధారణంగా ఉంటే సిజేరియన్ అవసరమవుతుందో లేదో తెలుస్తుంది. అలాగే, శిశువు పొదవలు బలహీనంగా ఉంటే, సహజ ప్రసవం సాధ్యమేనా అని నిర్ణయించవచ్చు. నిపుణులు ఈ స్కాన్‌ను తప్పనిసరిగా చేయించుకోవాలని సిఫార్సు చేస్తున్నారు, ఎందుకంటే ఇది సంభావ్య సమస్యలను ముందుగానే ఎదుర్కోవడానికి అవకాశాన్ని ఇస్తుంది. ఇలాంటి పరీక్షలు గర్భధారణను మరింత సురక్షితంగా మారుస్తాయి మరియు తల్లులకు ఆత్మవిశ్వాసాన్ని పెంచుతాయి. చివరగా, ఆధునిక వైద్య సదుపాయాల్లో ఈ స్కాన్ సులభంగా అందుబాటులో ఉంది, కాబట్టి దీన్ని మిస్ చేయకూడదు.



## బీట్‌రూట్ ఆకులు తింటే లాభామా?

బీట్‌రూట్ ఆకుల్లో విటమిన్లు, ఖనిజాలు పుష్కలంగా ఉన్నాయి. ఇవి రోగనిరోధక శక్తిని పెంచుతాయి, జీర్ణక్రియను మెరుగుపరుస్తాయి. గుండె ఆరోగ్యాన్ని కాపాడతాయి, మెదడు పనితీరును మెరుగుపరుస్తాయి. ఎముకలను బలోపేతం చేస్తాయి, కంటి చూపును రక్షిస్తాయి. ఫైబర్ అధికంగా ఉండటం వల్ల బరువు తగ్గడంలో సహాయపడతాయి. బీట్‌రూట్ ఆకులను మీ ఆహారంలో చేర్చుకోవడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చు. బీట్‌రూట్ మాదిరిగానే బీట్‌రూట్ ఆకుల్లో కూడా పోషకాలు పుష్కలంగా ఉంటాయి. బీట్‌రూట్ ఆకులు తింటే ఫెర్టిలిటీ రేటు పెరుగుతుంది. ఇందులోని ఫోలేట్ శిశువు ఎదుగుదలకు సహాయపడుతుంది. బీట్‌రూట్ ఆకుల్లో నైట్రేట్లు ఉంటాయి. ఇవి శరీరంలో ఆక్సిజన్ లెవెల్స్‌ను పెంచుతాయి. రక్తపోటును కంట్రోల్ చేస్తాయి. గుండెను ఆరోగ్యంగా ఉంచుతాయి. బీట్‌రూట్ ఆకుల్లో విటమిన్ ఎ కంటెంట్ పుష్కలంగా ఉంటుంది. ఇది కంటి ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తుంది. బీట్ రూట్ ఆకుల్లో విటమిన్ ఎ, సి, బి6తో పాటు ఐరన్ సమృద్ధిగా లభిస్తాయి. బీట్‌రూట్ ఆకులు తింటే ఇన్ఫెక్షన్ల నుంచి దూరంగా ఉండొచ్చు. ఎందుకంటే బీట్‌రూట్ ఆకుల్లో విటమిన్ సి కంటెంట్ పుష్కలంగా ఉంటుంది. ఇది రోగనిరోధకశక్తిని పెంచుతుంది. బీట్‌రూట్ ఆకుల్లో కరిగే ఫైబర్, కరగని ఫైబర్ ఉంటుంది. ఇవి పేగు ఆరోగ్యాన్ని మెరుగుపరుస్తాయి. బీట్‌రూట్ ఆకులు తింటే గట్ బ్యాక్టీరియా వృద్ధి చెందుతుంది. జీర్ణ సమస్యలు రావు. బీట్‌రూట్ ఆకులు తింటే వయస్సుతో పాటు వచ్చే కంటి సమస్యలు తగ్గుతాయి. అంతేకాదు.. బీట్‌రూట్ ఆకుల్లో ఫైబర్ ఎక్కువగా ఉంటుంది. ఇది కడుపు నిండిన ఫీల్ అందిస్తుంది. ఫలితంగా తక్కువ తింటారు. దీంతో బరువు తగ్గొచ్చు. బీట్‌రూట్ ఆకుల్లో మెగ్నీషియం, కాల్షియం, విటమిన్ డి అధిక మోతాదులో లభిస్తుంది. ఇవి ఎముకలను బలంగా, ఆరోగ్యవంతంగా మార్చుతాయి. బీట్‌రూట్ ఆకుల్లో ఉండే విటమిన్ బి6 మెదడు ఆరోగ్యాన్ని కాపాడుతుంది. బీట్‌రూట్ ఆకులు తింటే మెదడు పనితీరు మెరుగుపడుతుంది. జ్ఞాపకశక్తి పెరుగుతుంది.

# మీనాక్షి చౌదరి పెళ్లి.. క్లారిటీ ఇచ్చిన టీమ్

టాలీవుడ్ బ్యూటీ మీనాక్షి చౌదరి త్వరలో పెళ్లి చేసుకోబుతున్నట్లు సోషల్‌మీడియాలో వార్తలు వస్తున్నాయి. హీరో సుశాంత్‌తో కొంత కాలంగా ఆమె ప్రేమలో ఉన్నట్లు పెద్ద ఎత్తున ప్రచారం జరిగింది. అయితే, ఇదే అంశంపై కొద్దిరోజుల క్రితం మీనాక్షి చౌదరి క్లారిటీ ఇచ్చారు. అదంతా ఫేక్.. నేను పెళ్లి చేసుకోవడం లేదని గట్టిగానే చెప్పారు. అయినప్పటికీ సోషల్‌మీడియాలోని కొన్ని మీమ్ పేజీలు మాత్రం వైరల్ చేస్తూనే ఉన్నాయి. రెండురోజులుగా మళ్లీ ఇదే తంతు నెట్టింట కనిపిస్తుంది. వచ్చే ఏడాదిలో? మీనాక్షి, సుశాంత్‌ల పెళ్లి అంటూ ఫోటోలు షేర్ చేస్తున్నారు. ఇదే విషయంపై మీనాక్షీ టీమ్ రియాక్ట్ అయింది. కొద్దిరోజుల క్రితం మీనాక్షి చౌదరి, సుశాంత్ ఇద్దరూ ఒక ఎయిర్ పోర్టులో కలిసి కనిపించారు. ఇంకేముంది పెళ్లి వార్తలు లింకు చేశారు. దీంతో మరోసారి ఆమె వివరణ ఇచ్చుకోవాల్సి వచ్చింది. అయితే ఈసారి ఆమె టీమ్ స్పందించింది. వారిద్దరూ కేవలం స్నేహితులు మాత్రమేనని క్లారిటీ ఇచ్చింది. సోషల్‌మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తున్నారని చెప్పుకొచ్చారు. మీనాక్షికి సంబంధించి ఏదైనా విషయం ఉంటే తాము తప్పకుండా అందరికీ తెలుపుతామన్నారు. ఇకనైన ఈ రూమర్స్ కి ఫుల్‌స్టాప్ పెట్టాలని కోరుతున్నట్లు వారు అభ్యర్థించారు. హీరో సుశాంత్, మీనాక్షి చౌదరి కలిసి ఇచ్చట వాహనములు నిలపరాదు అనే సినిమాలో నటించారు. అలా వారిద్దరి మధ్య మంచి స్నేహం ఉంది.





# శశిరేఖ' కోసం చిరంజీవి స్టెప్పులు

మెగాస్టార్ చిరంజీవి- అనిల్ రావిపూడి మూవీ 'మన శంకర వరప్రసాద్ గారు'. ఈ మూవీ నుంచి కొద్దిరోజుల క్రితం విడుదలైన 'మీసాల పిల్ల' సాంగ్ ప్రేక్షకులను ఆకట్టుకుంది. అయితే, తాజాగా 'శశిరేఖ..' అంటూ కొనసాగే రెండో పాటకు సంబంధించిన ప్రోమోను షేర్ చేశారు. డిసెంబర్ 8న పూర్తి పాటను విడుదల చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ పాటకు లిరిక్స్ అనంత్ శ్రీరామ్ అందించగా.. భీమ్స్ సిసిరోలియో, మధుప్రియ ఆలపించారు. సంక్రాంతికి వస్తున్నాం సినిమాలో గోదావరి గట్టు సాంగ్‌ను మధుప్రియ ఆలపించిన విషయం తెలిసిందే.

# కార్తి 'అన్నగారు వస్తారు' ట్రైలర్

తమిళ నటుడు కార్తీ హీరోగా నటించిన తమిళ చిత్రం 'వా వాత్తియార్'. డిసెంబర్ 12న విడుదల కానుంది. అయితే, తెలుగులో 'అన్నగారు వస్తారు' అనే టైటిల్‌ను ఫిక్స్ చేశారు. నలన్ కుమారస్వామి దర్శకత్వంలో రూపొందిన ఈ చిత్రంలో కృతీ శెట్టి కథానాయికగా నటించారు. తాజాగా ఈ మూవీ నుంచి ట్రైలర్‌ను మేకర్స్ విడుదల చేశారు. ఈ మూవీని స్టూడియో గ్రీన్ అధినేత కేఈ జ్ఞానవేల్ రాజా నిర్మించారు. 'సత్యం సుందరం' వంటి క్లాసిక్ మూవీ తర్వాత కార్తి నటించిన సినిమా కావడంతో అభిమానులు భారీగానే అంచనాలు పెట్టుకున్నారు. అయితే, ఈ మూవీపై కృతీ శెట్టి చాలా ఆశలు పెట్టుకుని ఉంది. ఈ ప్రాజెక్ట్ విజయం సాధిస్తే ఆమెకు కోలీవుడ్‌తో పాటు తెలుగులో కూడా మరిన్ని ఛాన్సులు రావచ్చు.



# విశాఖలో 'విజయ పతాక'

విశాఖపట్నం

భారత టాపార్డర్ బ్యాటర్లు సిరీస్ గెలిపించారు. యశస్వి జైస్వాల్ అజేయ శతకంతో కదం తొక్కగా, సీనియర్ సూపర్ స్టార్లు రోహిత్ శర్మ, విరాట్ కోహ్లి ఫిఫ్టీలతో మెరిపించారు. అంతకుముందు పేసర్ ప్రసిధ్ కృష్ణ జోరందుకున్న సఫారీపై నిప్పులు చెరిగాడు. ఇతనికి తోడుగా కుల్దీప్ యాదవ్ తిప్పేశాడు. దీంతో పరుగుల పరంగా ఎటో వెళ్లాల్సిన దక్షిణాఫ్రికా అనూహ్యంగా 48 ఓవర్లయినా పూర్తిగా ఆడలేక ఆలౌటైంది. అలా విశాఖలో టీమిండియా విజయ పతాకాన్ని ఎగురవేసింది.

సొంతగడ్డపై టెస్టు సిరీస్‌ను కోల్పోయి దిగాలు పడిన టీమిండియా తెలుగు నేలపై తెగ మురిసే విజయాన్ని సాధించింది. శనివారం జరిగిన చివరి వన్డేలో భారత్ 9 వికెట్ల తేడాతో దక్షిణాఫ్రికాపై జయభేరి మోగించింది. మొదట సఫారీ జట్టు 47.5 ఓవర్లలో 270 పరుగులకు ఆలౌటైంది. క్వింటన్ డికాక్ (89 బంతుల్లో 106బీ 8 ఫోర్లు, 6 సిక్సులు) 'శత'క్కొట్టాడు. బవుమా (67 బంతుల్లో 48బీ 5 ఫోర్లు) రాణించాడు.

ప్రసిధ్ కృష్ణ, కుల్దీప్ చెరో 4 వికెట్లు తీశారు. తర్వాత భారత్ 39.5 ఓవర్లలో వికెట్ మాత్రమే కోల్పోయి 271 పరుగులు చేసి గెలిచింది. 'ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్'యశస్వి జైస్వాల్ (121 బంతుల్లో 116 నాటౌట్‌బీ 12 ఫోర్లు, 2 సిక్సులు) తొలి వన్డే సెంచరీ సాధించాడు. రోహిత్ (73 బంతుల్లో 75బీ 7 ఫోర్లు, 3 సిక్సులు), 'ప్లేయర్ ఆఫ్ ద సిరీస్'కోహ్లి (45 బంతుల్లో 65 నాటౌట్‌బీ 6 ఫోర్లు, 3 సిక్సులు) చెలరేగారు. 9న కటక్‌లో జరిగే తొలి టి20తో ఐదు మ్యాచ్‌ల సిరీస్ మొదలవుతుంది.

**ఆదుకున్న డికాక్**

20 ఓవర్లయిపోయాయి. దక్షిణాఫ్రికా జట్టు స్కోరేమో వంద దాటేసింది. ఇంకేం మరో పరుగుల విందు గ్యారంటీ అనిపించింది ఒక దశలో! ఇంతలో 21వ ఓవర్ ఆఖరి బంతికి కెప్టెన్ బవుమాను జడేజా అవుట్ చేశాడు. ఇదొక్కటి సఫారీ జోరును, స్కోరును వారి బ్యాటింగ్ తీరునే మార్చేసింది. అన్ని ఓవర్ల (50)ను ఆడకుండా చేసింది. బ్యాటర్లనంతా ఆలౌట్ చేసింది. ఇదంతా కూడా మరుసటి 27 ఓవర్లలోనే జరిగింది. 300 పైచిలుకు ఖాయమనుకున్న స్కోరు 270 పరుగుల వద్దే ఆగిపోయింది. 21వ ఓవర్ నుంచి 48 ఓవర్ ముగియక ముందే 156 పరుగుల వ్యవధిలో 9 వికెట్లు కూలడంతోనే సఫారీ అధోగతి పాలైంది. అంతకుముందు బ్యాటింగ్‌కు





దిగగానే రికెల్టన్ (0) వికెట్‌ను కోల్పోయిన దక్షిణాఫ్రికాను డికాక్, కెప్టెన్ బవుమా నడిపించారు. ఇద్దరు రెండో వికెట్‌కు 113 పరుగులు జోడించారు. బవుమాను అవుట్ చేసిన జడేజా అంతా మార్చేశాడు. తర్వాత వచ్చిన వారెవరూ ప్రసిధ్ పేస్‌ను, కుల్దీప్ స్పిన్‌ను ఎదుర్కోలేకపోయారు.

**జైస్వాల్ ధమాకా**

ఈ సిరీస్‌లో వరుస రెండు మ్యాచ్‌ల్లోనూ ఇరు జట్లు కలిసి అవలీలగా 600 పైచిలుకు స్కోర్లు చేయడం చూసిన మనకు ఈ స్కోరును చూస్తే ఏమంత కష్టసాధ్యం కాదని ఇట్టే తెలిసిపోతుంది. అందుకు తగ్గట్లే ఓపెనర్లు రోహిత్, జైస్వాల్ సఫారీ బౌలర్లపై ఎదురుదాడికి దిగి పరుగులు రాబట్టారు. 10.1 ఓవర్లో జట్టు స్కోరు 50 దాటింది. 20వ ఓవర్లో వందకు చేరింది. 25వ ఓవర్లోనే 150 పరుగులకు చేరడంతోనే గెలుపు పిలుపు వినిపించింది.

ఈ క్రమంలో ముందుగా రోహిత్ 54 బంతుల్లో తర్వాత జైస్వాల్ 75 బంతుల్లో ఫిఫ్టీలు పూర్తి చేసుకున్నారు. తొలివికెట్‌కు 155 పరుగులు జోడించాక రోహిత్ జోరుకు కేశవ్ మహరాజ్ కళ్లెం వేశాడు. సూపర్ ఫామ్‌లో ఉన్న కోహ్లి వచ్చి రావడంతోనే చేదంచేపనిలో పడ్డాడు. చూడచక్కని బౌండరీలు స్ట్రోక్ ప్లేతో జైస్వాల్ 111 బంతుల్లో శతకాన్ని పూర్తి చేసుకోగా... కాసేపటికే కోహ్లి 40 బంతుల్లో ఫిఫ్టీ సాధించాడు. ఇద్దరు అబేధ్యమైన రెండో వికెట్‌కు 116 పరుగులు జోడించారు.

**మనం టాస్ గెలిచామోచ్!**

విశాఖలో మ్యాచ్ మొదలయ్యే ముందు 'టాస్ కా బాస్'.... మ్యాచ్ ముగిశాక 'సిరీస్ కా బాస్'రెండు టీమిండియానే! కీలకమైన మ్యాచ్‌లో కెప్టెన్ కేఎల్ రాహుల్ టాస్ గెలిచాడు. వరుసగా 20 మ్యాచ్‌ల్లో టాస్‌లు ఓడిన భారత్ ఎట్టకేలకు 21వ మ్యాచ్‌లో టాస్ నెగ్గింది. టీమిండియా ఒక్క మార్పుతో బరిలోకి దిగింది. ఆల్‌రౌండర్ సుందర్‌ను పక్కనబెట్టి హైదరాబాదీ స్టార్ తిలక్ వర్మకు తెలుగు గడ్డపై మ్యాచ్ ఆడే అవకాశం కల్పించారు.

**20,048**

'హిట్‌మ్యాన్'రోహిత్ అంతర్జాతీయ క్రికెట్‌లో చేసిన పరుగులివి. టెస్టులు, వన్డేలు, టి20 ఈ మూడు ఫార్మాట్లలో కలిపి 20 వేల పైచిలుకు పరుగులు చేశాడు.

**స్కోరు వివరాలు**

దక్షిణాఫ్రికా ఇన్నింగ్స్: డికాక్ (బి) ప్రసిధ్ 106బీ రికెల్టన్ (సి) రాహుల్ (బి) అర్ష్ దీప్ 0బీ బవుమా (సి) కోహ్లి (బి) జడేజా 48బీ బ్రీట్‌కి (ఎల్బీడబ్ల్యూ) (బి) ప్రసిధ్ 24బీ మార్క్‌రమ్ (సి) కోహ్లి (బి) ప్రసిధ్ 1బీ బ్రెవిస్ (సి) రోహిత్ (బి) కుల్దీప్ 29బీ యాన్సెన్ (సి) జడేజా (బి) కుల్దీప్ 17బీ బాష్ (సి) అండ్ (బి) కుల్దీప్ 9బీ కేశవ్ నాటౌట్ 20బీ ఎన్‌గిడి (ఎల్బీడబ్ల్యూ) (బి) కుల్దీప్ 1బీ బార్ట్‌మన్ (బి) ప్రసిధ్ 3బీ ఎక్స్‌ట్రాలు 12బీ మొత్తం (47.5 ఓవర్లలో ఆలౌట్) 270. వికెట్ల పతనం: 1%–1, 2–114, 3–168, 4–170, 5–199, 6–234, 7–235, 8–252, 9–258, 10–%270. బౌలింగ్: అర్ష్ దీప్ 8%–1–36–%1, హర్షిత్ 8%–2–44–%0, ప్రసిధ్ కృష్ణ 9.5%–0–66–%4, జడేజా 9%–0–50–%1, కుల్దీప్ 10%–1–41–%4, తిలక్ వర్మ 3%–0–29–0.

భారత్ ఇన్నింగ్స్: జైస్వాల్ నాటౌట్ 116బీ రోహిత్ (సి) బ్రీట్‌కి (బి) కేశవ్ 75బీ కోహ్లి నాటౌట్ 65బీ ఎక్స్‌ట్రాలు 15బీ మొత్తం (39.5 ఓవర్లలో వికెట్ నష్టానికి) 271. వికెట్ల పతనం: 1%–%155. బౌలింగ్: యాన్సెన్ 8%–1–39–%0, ఎన్‌గిడి 6.5%–0–56–%0, కేశవ్ 10%–0–44–%1, బార్ట్‌మన్ 7%–0–60–%0, బాష్ 6%–0–53–%0, మార్క్‌రమ్ 2%–0–17–0.

PRINTED AND PUBLISHED BY PANUTULA PRIYANKA, ON BEHALF OF PANUTULA PRIYANKA, PRINTED AT M/S.PARAHUSHAR PRINTING PUBLICATION, 1-4-36, SRINAGAR COLONY, MAHABUBABAD, WARANGAL TELANGANA -506101.AND PUBLISHED AT #H.NO.12-155, RAVINDER REDDY COMPLEX, NEAR HANUMANTEMPLE, IDA BOLLARAM MUNICIPALITY, JINNARAM MANDAL, SANGAREDDY DIST - 502325, TELANGANA STATE. EDITOR: PANUTULA PRIYANKA. RNI NO: TGTEL/25/A1872, Email: mathrubhoomiceo@gmail.com, Phone: 9182698313.